


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
ఏప్రిల్ 29, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

::: సిఎం రేవంత్‌రెడ్డి

# బిఆర్ఎస్‌కు మూడో స్థానమే



హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్లమెంట్ స్థానాల్లో జరిగే ఎ న్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులకు మూడోస్థా నం దక్కుతుందని, నల్లగొండ, ఖమ్మం స్థానాల్లో మాత్రమే రెండోస్థానం దక్కుతుందని తమ సర్వేలో తేలిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు, తాము అధికారంలోకి వచ్చాక విద్యుత్, వాటర్ విషయంలో లె క్కలు తీద్దామని, గతంకన్నా ఇప్పుడు తా ము జాగ్రత్తతో వ్యవహారిస్తున్నా మని, ని రంతరం కరెంట్‌పోకుండా చూడా లని అ ధికారులకు ఆదేశాలు జారీ చేశామని సి ఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్‌లో ని తన నివాసంలో శనివారం విలేకరుల తో సిఎం రేవంత్ చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఎండిపోయిన రిజర్వాయర్ల ను బిఆర్ఎస్ ప్రభుత్వం తమకు అప్పచెప్పిందని, ప్రస్తుతం దానివల్ల రా ష్ట్రవ్యాప్తంగా బోర్లు ఎండిపోయాయని ఆ యన తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన కొత్తలో కొందరు అధికారులు బిఆర్ఎస్‌కు తొత్తులుగా వ్యవహరించారని ఆ సమయంలో వారు వాటర్, కరెంట్ సరఫరా విషయంలో కావాలనే ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని సిఎం రేవంత్ ఆరోపించారు. దానిని తాము గమనించి కొందరు అధికారులపై చర్యలు చేపట్టామని, ప్రస్తుతం సమస్య సద్దుమణిగిందని అన్నారు. కరెంట్, వాటర్ విషయంలో బిఆర్ఎస్ కుటిల రాజకీయాలు చేయడంతో పాటు ఆ తప్పును మా ప్రభుత్వంపై నెట్టివేయడానికి ప్రయత్నించి ందని, దానిని తాము తిప్పికొట్టడంలో విజయ వంతం అ య్యామని సిఎం రేవంత్ అన్నారు. ప్రస్తుతం కొత్త కరెంట్ కనెక్షన్‌లకు త మ ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని, ఆయా ఏరియాల్లో కొత్త కనెక్షన్‌లు ఇచ్చేటప్పుడు కొంతమేర అక్కడక్కడ విద్యుత్ సరఫరాకు అం తరాయం ఏర్పడుతోందని రేవంత్ తెలిపారు. లేనిపోని అబద్ధాలతో కెసిఆర్ దుష్ప్రచారం చేస్తున్నారని సిఎం రేవంత్ మండిపడ్డారు. మొన్న సూర్యాపేటలో కరెంట్ పోయిందని కెసిఆర్ అబద్ధం చెప్పారని, ఈరోజు మహబూ బ్‌నగర్‌లోనూ కెసిఆర్ అవే అబద్ధాలు చెప్పారని సిఎం రేవంత్ ఫైరయ్యారు. కెసిఆర్ ఇంత అధికార దాహం ఎందుకని సిఎం ప్రశ్నించారు.

### రైతుల మృతులపై బిఆర్ఎస్‌వి తప్పుడు ఆరోపణలు

తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 200మంది రైతులు మృతిచెందారని బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వానికి అందిన లెక్కల ప్రకారం ఇప్పటివరకు 18 మంది రైతులు మృతిచెందారని, దానికి సంబంధించి వారి కుటుంబాలు ప్రభుత్వం నుంచి సాయం కోసం దరఖాస్తు చేసుకున్నాయని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగునెలల్లో గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలకు సుమారుగా రూ.24 వేల కోట్ల పైచిలుకు చెల్లించామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, అవినీతికి సంబంధించి వైట్‌పేపర్‌ను తాము విడుదల చేశామని, దీనికి సంబంధించి అసెంబ్లీలో చర్చ చేపట్టామని ఆ చర్చలో పాల్గొనాలని బిఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ సిఎం కెసిఆర్‌కు సూచించినా ఆయన అసెంబ్లీ వైపు రాలేదని సిఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



# కేంద్రంలో చక్రం తిప్పేది మనమే

## పేగులు తెగేదాకా కొట్లాడేది మనమే

జైళ్లకు.. తోకమట్టకు నేను భయపడతానా?

భయపడి ఉంటే తెలంగాణ వచ్చేదా??

నా గుడ్లు పీకుతాడట.. చెడ్డీ లాక్కొంటాడట ఇదేనా సీఎం మాట్లాడే భాష?


వరంగల్ రోడ్ షోలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్

తరలించే కుట్ర.. మోదీపై ఫైర్

'కేంద్రంలో వచ్చేది హంగ్.! ఏ పార్టీకి మెజారిటీ వచ్చే అవకాశం లేదు..! హంగ్ వస్తే.. మనమే కింగ్ అవుతాం. నరేంద్ర మోదీకి 200 సీట్లకు మించి రావు. ఈ మోకా(అవకాశం)లో తెలంగాణలో 14-15 ఎంపీ సీట్లిస్తే.. పేగులు తెగేదాకా కొట్లాడేది మనమే" అని బీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల చంద్రశేఖర్రావు అన్నారు.

వరంగల్, ఏప్రిల్ 28 : కేంద్రంలో కీలకంగా మారితే.. తెలంగాణ హక్కుల కోసం కొట్లాడవచ్చని వ్యాఖ్యానించారు. ఆదివారం రాత్రి ఆయన హనుమకొండ చౌరస్తాలో జరిగిన బీఆర్ఎస్ రోడ్ షోలో మాట్లాడారు. గోదావరి నీళ్లను తమిళనాడు, కర్ణాటకకు తర లించేందుకు ప్రధాని మోదీ కుట్రలు చేస్తున్నారని, ఆ మేరకు నోటీసులు

మిగతా 2 లో



## శ్రీరాముడు బీజేపీ ఎంపీనా.. లేక బీజేపీ ఎమ్మెల్యేనా

రాముడిని దేశానికి పరిచయం చేసినట్లుగా బీజేపీ నేతలు ప్రచారం

బీజేపీపై ధ్వజమెత్తిన బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతుండటంతో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు గుప్పించుకుంటున్నారు. మ-రోసారి బీజేపీ, కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర విమర్శలు గుప్పించారు. దేవుడైనా రాముడిని బీజేపీ నేతలు రాజకీయాల్లోకి తీసుకొచ్చి లబ్ధి పొందేలా ప్లాన్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతి దానికి రాముడిని తెరమీదకు తీసుకువస్తున్నారని చెప్పారు. రాముడు ఏమైనా బీజేపీ ఎంపీనా, లేక బీజేపీ ఎమ్మెల్యేనా అని

మిగతా 2 లో

# భయాందోళనలు సృష్టించి లబ్ధి పొందేందుకు రాజకీయ డ్రామా

## రిజర్వేషన్ లపై కాంగ్రెస్ కాలకూటవిషం చిమ్ముతోంది

గ్యారంటీల అమలుపై ప్రజల దృష్టిని మళ్లించేందుకు డ్రామాలు

అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవమా నించింది,

రిజర్వేషన్ లకు తూట్లు పొడిచింది కాంగ్రెస్ పార్టీయే

మతపరమైన రిజర్వేషన్లను మా త్రమే బిజెపి రద్దు చేసి తీరుతుంది

స్వదేశీ బీజేపీకి, విదేశీ కాంగ్రెస్కు మధ్య జరుగుతున్న పోరాటమిది

ఎస్సీ, ఎస్టీలకు పారిశ్రామివేత్తలను చేయడమే మోదీ సర్కార్ లక్ష్యం

హుజూరాబాద్ లో ఇంటింటికీ బీజేపీ పేరుతో సంజయ్ ఎన్నికల ప్రచారం



బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేస్తారం టూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. బిసి, ఎస్సీ, ఎస్టీల్లో భయాందోళనలు సృష్టించి రాజకీ య లబ్ధి పొందడానికి కాంగ్రెస్ చేస్తున్న విష ప్రచారంలో భాగమే సీఎం రేవంత్ వ్యాఖ్యలని అన్నారు.

హుజూరాబాద్ ఏప్రిల్ 28 : వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉ ండటంతో వారి దృష్టిని మళ్లించేం దుకు ఆడుతున్న రాజకీయ డ్రామా అని విమర్శంచారు. రాజ్యాంగాన్ని తూ.చ తప్పకుండా అమలు చేసే పార్టీ బీజేపీ అని, ఎస్సీ,

మిగతా 2 లో



# ఎండలతో బీకేర్ ఫుల్

అవసరమైతేనే బయటకు రావాలి

45 డిగ్రీల ఉష్ణోగ్రతకు పైమాటే

ఇప్పటికే అధికారుల హెచ్చరికలు

మీరు ఇళ్ల నుంచి బయటికి వెళ్తున్నారా? బీ కేర్‌ఫుల్!. అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి కాలు బయటపెట్టకండి. ఎందుకంటే, తెలుగురాష్ట్రాలకు రెడ్ వార్నింగ్ ఇచ్చింది వాతావరణశాఖ. మరో 3 రోజులపాటు ఎండలు మండిపోతున్నాయని హెచ్చరించింది ఐఎండీ.. తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. ఎండ వేడికి జనాలు ఒక్కరి బిక్కిరి

మిగతా 2 లో



## నవాబులు, నిజాంలపై ఈగ కూడా వాలనీయరు..

### రాహుల్‌పై మోదీ విసుర్లు

కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ యువరాజు (రాహుల్) దేశాన్నేలిన రాజులు, మహారాజులను అగౌరపరుస్తూ, నవాబులు, నిజాంలు, బాద్‌షాలపై అకృత్యాలపై మాత్రం నోరు మెదపరని విమర్శించారు.

అనేక హిందూ దేవాలయాలను ధ్వంసం చేసిన ఔరంగజేబ్‌ను కాంగ్రెస్ పార్టీ ఏనాడూ విమర్శించిన పాపన పోలేదని అన్నారు. కర్ణాటకలోని బెళగవిలో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ మాట్లాడుతూ, ఇండియానేలిన రాజులు అకృత్యాలు చేసి పేద ప్రజల ఆస్తులు కొల్లగొట్టారని కాంగ్రెస్ షెహజాదా (రాహుల్) చెబుతుంటారని, సుపరిపాలన, దేశభక్తికి ప్రతీకలైన ఛత్రపతి శివాజీ మహరాజ్, రాణి

మిగతా 2 లో

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

**చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు**
**రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన ఖాజా పాషా**







బాలాపూర్, వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ ఖాజా పాషా, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా ఖాజా పాషా మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరుతున్నట్లు చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఎన్ ఆర్ సి, సి సి ఏ, ట్రిపుల్ తలాక్ వంటి బిల్లులను ప్రవేశపెట్టిందన్నారు. జీఎస్టీ ద్వారా పేద ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతుందని ఖాజా పాషా విమర్శించారు. బిజెపి ప్రభుత్వ ఆగడాలను వ్యతిరేకించే వారంతా ఒకే వేదిక మీదికి రావాలని కోరారు. చేవెళ్ల లోకసభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. సెక్యులర్ భావజాలం కలిగిన కాంగ్రెస్ పార్టీ వల్లే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని చెప్పారు. రంజిత్ రెడ్డి కూడా అన్ని వర్గాలకు న్యాయం చేసే సెక్యులర్ లీడర్ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు చేయి పై ఓటు వేసి, రంజిత్ రెడ్డిని గెలిపించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఖాజా పాషా నాయకత్వంలో రంజిత్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ సమక్షంలో జాఫర్, సయ్యద్ అజీజ్, సయ్యద్ ఇంతియాజ్, సయ్యద్ ఇలియాస్ పాషా, అస్లాంతో పాటు వందలాది మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# అధికార పార్టీలో కొనసాగాలనుకునే ఈ పొద్దు తిరుగుడు పువ్వులు ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే.!

**అధికార పార్టీలో ఉండడం.**
**అధికారం ఇస్తే దోచుకోవడం వీరి ఆలోచన.!**

**పార్టీ కోసం పని చేసే నాయకులు ఎవరో,**
**డబ్బు కోసమే పని చేసే నాయకులు ఎవరో ప్రజలకు తెలిసింది**

**కాంగ్రెస్ లో చేరిన నాయకులతో నారాయణపూర్ మండలంలో**
**బిఆర్ఎస్ పార్టీ దరిద్రం పోయిందన్న నీళ్ల లింగస్వామి గౌడ్**

**వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**గణేష్ సాగర్‌తో నీళ్ల లింగస్వామి గౌడ్ ముఖాముఖి**



అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలో అంతా మేమే అన్నట్లు ఎన్నికల్లో గులాబీ అధిపతుల్లాగా చలామనైనా నాయకులు , ఉద్యమకారులను పక్కనపెట్టి వారి మీద చాడీలు చెప్పి, మేమే అధిపతులం అనే అహంకారంతో పార్టీ క్యాడర్ ని సర్వనాశనం చేసి, బిఆర్ఎస్ పార్టీ అధికారం పోగానే ఆగమేఘాల మీద అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గుమాలిన చర్యగా, భావించారు తెలంగాణ ఉద్యమ నాయకులు రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్, సంస్థాన్ నారాయణపురం, కందక భూముల మీద కన్నేసిన ఈ రాజకీయ నాయకులు ,బిఆర్ఎస్ లో అంతా మేమే అంటూ స్థానిక ఎన్నికల్లో గెలిచి దోచుకునే ప్రయత్నం చేసి అధికారం పోగానే నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో చేరడం ప్రజలు గుర్తించారని, ఇప్పటికైనా టిఆర్ఎస్ ఉద్యమ సమయం నుంచి ఇప్పటివరకు ఎన్నో సంవత్సరాలుగా, టిఆర్ఎస్ ని నమ్ముకున్న నాయకుల్ని ప్రజలు నమ్మాలని తెలిపారు. తెలంగాణ ఉద్యమ నాయకులు రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్ , డబ్బుకు ఆశపడి వచ్చినోళ్లు డబ్బు కోసం వేరే పార్టీలోకి వెళ్తారని వాళ్ల గురించి ప్రజలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. వాళ్ల సిగ్గుమాలిన చర్యలకు స్పందించాల్సిన అవసరం బిఆర్ఎస్ కు లేదు అని తెలిపారు నీళ్ల లింగస్వామి గౌడ్, అవకాశం ఉన్న కాడ అవినీతి అక్రమాలతో డబ్బు సంపాదించి. అవి బయట పడతాయని భయంతో ఇతర పార్టీలో చేరుతున్నారని అన్నారు. డబ్బు ఆశపడే ఈ గబ్బు నాయకులను ప్రజలు నమ్మొద్దని తెలిపారు నీళ్ల లింగస్వామి గౌడ్

# రంజిత్‌రెడ్డికి మద్దతుగా జేబీ కాలనీలో ప్రచారం



సరూర్ నగర్, వార్త మిర్రర్ : సరూర్నగర్ దివిజన్ డాక్టర్స్ కాలనీ జె బీ కాలనీ డాక్టర్స్ కాలనీ సౌత్ లలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ సరూర్నగర్ దివిజన్ డాక్టర్స్ కాలనీ జేబీ కాలనీ డాక్టర్స్ కాలనీ సౌత్ లలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని గెలిపించాలని సరూర్నగర్ డివిజన్ లో డాక్టర్స్ కాలనీ క్లస్టర్ నాయకులు వి ఎస్ ఎన్ శ్రీనివాసరావు రామ్మూర్తి గుప్తా లో ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార కార్యక్రమంలో సరూర్నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనిత దయాకర్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బేరాబాలన్న (బాలకిషన్ ) ఆకుల అరవింద్ కుమార్ సరూర్నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు నల్లంకి ధనరాజ్ గౌడ్ లు వందలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తల తొ విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించారు.. రంజిత్ రెడ్డి ని గెలిపించాలని జరిగిన ప్రచారంలో కాలనీ వాసులను ఉద్దేశించి మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనిత దయాకర్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బేరా బాలన్న ( బాలకిషన్ ) ఆకుల అరవింద్ కుమార్ మంచినీళ్ల సుదర్శన్ ముదిరాజ్ లు మాట్లాడుతూ సరూర్నగర్ డివిజన్లో ఉన్న 70 వేల మంది ఓటర్ మహాశయులను గతంలో మంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రా రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా నిర్లక్ష్యం వహించారని సరూర్నగర్ పట్టణంలో ప్రజలందరూ సబితా ఇంద్రారెడ్డి మీద గుర్రు గా ఉన్నారని డివిజన్ పరిధిలో ఉన్న రికార్డితే గాని డొక్కాడని అణగారిన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ముఖ్యమంత్రి గారు రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు అమలను ప్రజలు హర్షిస్తున్నారని తప్పకుండా పార్లమెంట్ సభ్యునిగా రంజిత్ రెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. ఈ యొక్క ప్రచార కార్యక్రమంలో వి ఎస్ ఎన్ శ్రీనివాసరావు రామ్మూర్తి గుప్తా నయీమ్ ఇమ్రాన్ మహమ్మద్ అలీ అరుణ నాగమణి లోడి నరసింహ గౌడ్ కొయ్యడ జనార్ధన్ జంగారెడ్డి గంగం కిషోర్ సంతోష్ కర్నాటి శ్రీనివాసులు నేత కరీం.. ల తో పాటు 200 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో కూడిన కరపత్రాన్ని ఓటర్ మహాశయులకు అందజేశారు

## రంజిత్ రెడ్డి భారీ విజయానికి కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలి: శంకర్‌పల్లి మండల పిఏసిఎస్ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్‌రెడ్డి





శంకర్‌పల్లి: ఏప్రిల్ 28: (వార్త మిర్రర్): కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చేవెళ్ల నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి భారీ విజయానికి కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని శంకర్‌పల్లి మండల పిఏసిఎస్ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధి మహాలింగాపురం గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఎడ్ల బండి పై రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ఓటర్లకు వివరించి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కోసమైనా చేవెళ్ల ఎంపీ స్థానాన్ని గెలిపించుకోవాలని కోరారు. మతోన్మాద బీజేపీ సర్కారును గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు. రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి రెండోసారి పార్లమెంటుకు పంపించాలని రాజశేఖర్ రెడ్డి ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## అంబర్పేటలో గౌడ సంఘాల ఆత్మీయ సమ్మేళనం

అంబర్ పేట, వార్త మిర్రర్ : బతుకమ్మకుంట అంబర్పేట లో గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం లో వివిద గౌడ సంఘాల కులస్తులు నాయకులు పాల్గొన్నారు..ఈ సమావేశాన్ని ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు గందమల్ల ఆనంద్ గౌడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసారు.. ముఖ్య అథిదులుగా, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి , నేషనల్ ఓబిసి అధ్యక్షులు డాక్టర్ కె. లక్ష్మణ్ .. సమన్వయ కర్తగా బీజెపి సీనియర్ నాయకులు కొయ్యాడ నర్సింగ్ గౌడ్, నూతన గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉడుతల బాలకృష్ణ గౌడ్, గౌరవ అధ్యక్షులు గడ్డమీది విజయ్ కుమార్ గౌడ్, జె.ఎ.సి అడ్వైజరీ ముద్దగోని రామ్మోహన్ గౌడ్, కృష్ణ గౌడ్, కొయ్యాడ బాలకృష్ణ గౌడ్, లక్ష్మి గౌడ్, మిట్టవాణి గౌడ్, పల్లవి గౌడ్, మంజుల గౌడ్, సుబాష్ గౌడ్, మాచనపల్లి సుప్రియా నవీన్ గవబడ్, గుండగోని భరత్ గౌడ్, పలుస బాలరాజ్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, హిమగిరి గౌడ్, రమేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, అంజి గౌడ్ మహెష్ గౌడ్ మొదలగు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు..





## సర్పంచులు బిజెపిలో చేరిక

వార్త మిర్రర్ 28 నవాబు పేట్ : బిజెపిలో చేరిన నవాబ్ పేట మండలనికి చెందిన సర్పంచులు చేవెళ్ల అసెంబ్లీ నవాబుపేట్ మండలం వివిధ గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ సర్పంచులు మూకుమూడిగా రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. బిజెపిలో చేరిన సర్పంచులు రత్నం వనంపల్లి రామచంద్రయ్య, కడిచెర్ల అంజయ్య, మాదారం నరసింహారెడ్డి, పూలపల్లి సుధాకర్ రెడ్డి, కేశవ పల్లి సుభాన్ రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, వట్టిమినపల్లి ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ రామకృష్ణారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు గాలయ్య మండల ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి మల్లేశం మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మదాకర్ రెడ్డి అసెంబ్లీ నాయకులు మరియు జిల్లా నాయకులు పాల్గొనడం జరిగింది.



## పలు శుభకార్యాలలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి

చింతపల్లి, వార్తమిర్రర్ ఏప్రిల్ 28 : చింతపల్లి మండలం మదనాపురం సిద్దాల ధశరథ గార్డెన్స్ లో కుర్మేడు గ్రామానికి చెందిన పొలమోని తిరుపతమ్మ యాదయ్య కుమార్తె అపర్ణ సాయి కుమార్ వివాహం. చింతపల్లి మండలం కుర్మేడు గ్రామానికి చెందిన కుర్మేటీ లక్ష్మి దేవి వెంకటరమణ కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం,చింతపల్లి మండలం కేంద్రములోని సాయి రాఘవేంద్ర పంక్షన్ హాల్ లో నసర్లపల్లి గ్రామానికి చెందిన పంబలి పుష్పలత రాజ్ కుమార్ కుమారుడు రుద్వేద్ మొదటి పుట్టిన రోజు వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి గారు పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నసర్లపల్లి డీలర్ వెంకటయ్య, బిఆర్ఎస్ నాయకులు ఓరుగంటి యాదయ్య, కుంభం శ్రీశైలం గౌడ్,మేకల వెంకటయ్య యాదవ్,నాదిరి శ్రీశైలం,ఎర్ర జగన్,సిమర్ల కృష్ణ యాదవ్, చిట్టెమ్మ, పాల్గొన్నారు.

## గుండారం గ్రామ శివారులో బైక్ అదుపుతప్పి వక్తి మృతి



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 : సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామానికి చెందిన రణం లింగయ్య వయసు 41 సంవత్సరాలు సెంట్రింగ్ వృత్తి చేస్తూ జీవిస్తాడు.ఈ నెల 24వ తేదీన సెంట్రింగ్ పని నిమిత్తం బెజ్జంకి వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో రాత్రి 10 గంటల సమయంలో తన యొక్క టీవీఎస్ ఎక్సెల్ బండి నెంబర్ టీఎస్ 23 ఎఫ్ 8254 తిరిగి వెళుతుండగా గుండారం గ్రామ శివారులో,ఆయిల్ ఫామ్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడగా అతని తలకు బలమైన గాయం కావడం వల్ల గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మరణించాడని కుంటుంబ సభ్యులు తెలిపారు.మృతుడికి ఒక కుమారుడు,ఒక కూతురు వున్నారు.మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని బెజ్జంకి ఎస్సై కృష్ణా రెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీమోసపు హామీలకు కాలం చెల్లింది

### క్యామ మల్లేష్ కు మద్దతుగా మొదలైన ఇంటింటి ప్రచారం

### జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి



వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఏప్రిల్ 28 : అబద్దపు హామీలతో ఎల్లకాలం మను గడ సాగించలేరని, కాంగ్రెస్ పార్టీ మోసపు హామీలకు కాలం చెల్లిపోయిందని జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. బిఆర్ ఎస్ పార్టి భువనగిరి పాంర్లమెంటు నియోజకరం బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి క్యాను మల్లేష్ కు మద్దతుగా ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం, తులేకలాన్ గ్రామాలలో జరిగిన ఇంటింటికి బీఆర్ ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో" ఎంపిపి కృపేష్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికలలో పచ్చి అబద్ధాలను ప్రచారం చేసి అదికారంలోకొచ్చిందచి మండిపడ్డారు. రైతులకు 15వేల రైతుబంధు, రెండులక్షల రుణమాఫి, 500 రూపాయలు క్వింటాలుకు బోనస్, కౌలురైతులకు 15వేలు, రైతు కూలీలకు ఏడానికి 12 వేలు, నాణ్యమైన ఉచిత కరెంటు హామీలనిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మోసం చేసిందని తీవ్రంగా విమర్శింవారు. యువతకు ఏడాదికి రెండులక్షల ఉద్యోగాలిస్తామని చెప్పి, మెగా డియస్సీ ఏర్పాటు చేస్తామని చెప్పి అధికార పగ్గాలు చేపట్టగానే వాటికి చరమగీతం పాడందని ఆయన విమర్శించారు. మహీళలకు నెలకు 2500, ఉచిత గృహ విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ హామీలను అటకెక్కించి ప్రజలను నిలువునా దగాచేసింద్రని మండిపడ్డారు. కాంగ్రెస్ మోసపు, హామీలకు తగిన రీతిలో బుద్ధి చెప్పడానికి పార్లమెంటు ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. దండుమైలారం గ్రామనాఖ అధ్యక్షులు మంగ ఐలేష్ తులేకలాన్ అధ్యక్షుడు గుజ్జ యాదగిరి, మాజీ సర్పంచులు రావణమోని మల్లేశ్వరి, చిలుకల యాదగిరి ,చీమల జగన్నాథం, వైస్ చైర్మెన్ సామ రవిందర్ రెడ్డి, కొంగర బీరప్ప, యాసాని రాజిరెడ్డి, బాష, పరమేష్,ప్రకాష్,కృష్ణారెడ్డి, అంజిబాబు, శ్రీశైలం, రవీందర్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రాలో కుటుంబ పార్టీలకు స్వస్తి చెప్పండి

### రాజకీయ పార్టీలకు లక్ష్మీనారాయణ సవాల్



విశాఖపట్నం వార్త మిర్రర్ సీఎం జగన్ విడుదల చేసిన మేనిఫెస్టోలో రాష్ట్ర అప్పులు, ఆస్తులు కూడా పెట్టాలని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తెలిపారు. అలాగే స్టాంప్ పేపర్లపై తమ హామీలను రాసివ్వాలని అన్ని రాజకీయ పార్టీలకు సవాల్ విసిరారు. రౌడీయిజం లేని రాష్ట్రం తీసుకువస్తానని తాను స్టాంప్ పేపర్పై రాసిస్తానని ప్రకటించారు. యువతకు తమ పార్టీ పెద్దపీట వేస్తుందని తెలిపారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కే బాలరాజు నియామకం

### ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బాలరాజుకు నియామక పత్రాన్ని అందజేశారు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన కె బాలరాజు నియమితులయ్యారు. ఈ మేరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయి,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవల అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సమర్థవంతంగా పార్టీని మరింత పటిష్టపరిచి పూర్వవైభవం తెచ్చేందుకు తన కృషి చేస్తానన్నారు,రానున్న పార్లమెంటు ఎన్నికలలో తెలంగాణలో అత్యధిక మెజార్టీ స్థాయిలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తానని ధీమా వ్యక్తం చేశారు. తనకి పదవి బాధ్యతలు అప్పగించిన ఏఐసీసీ ప్రెసిడెంట్ ఖర్గే,కేసీ వేణుగోపాల్,దీప దాస్ మున్షి,మహేష్ కుమార్,భీమశంకర్,సంగ్రామ్ తౌడే,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు రవీందర్,పిట్టల బాలరాజు, కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రీరామలీలా మహోత్సవంలో "వాసుపల్లి"

విశాఖపట్నం వార్త మిర్రర్ జీవీఎంసీ 39 వ వార్డు కోటవీధిలో గల శ్రీరామలీలా మహోత్సవంలో వాసుపల్లి గణేష్కుమార్ పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. శ్రీ రామాలయం, జాలరి కమిటీ ఆహ్వానం మేరకు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్కుమార్ కు ముందుగా ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కాసరపు సత్యారావు, జాలారి కుల పెద్దలు కదిరి అప్పారావు ప్రభాకర్ సీ మన్ శ్రీను, వైసీపీ మండల అధ్యక్షురాలు కొల్లి సింహాచలం పాల్గొన్నారు.



## వెస్ట్ నియోజకవర్గంలో ఆనంద్ ప్రచారం జోరు

విశాఖపట్నం వార్త మిర్రర్ షీలా నగర్ లో విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి,విశాఖ డెయిరి చైర్మన్ శ్రీ ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ క్యాడర్ ,నాయకులుతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ మేనిఫెస్టో సంబంధించి పలు విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్.ఎ రెహమాన్ ,పీలా ఉమా రాణి ,డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ,EX. జీవీఎంసీ కో ఆప్షన్స్ సభ్యులు బెహరా భాస్కరరావు ,రాష్ట్ర,పార్లమెంట్,సిటీ నాయకులు,సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు,పార్టీ మండల అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,రాష్ట్ర, బిసి కార్పొరేషన్ చైర్మన్ & డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు & సభ్యులు, JCS మండల కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు,గృహ సారథులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గుగ్గిళ్ల గ్రామంలో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రచారం

### మచ్చలేని నాయకులు కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్

### గుగ్గిళ్ల గ్రామ బిజెపి అధ్యక్షులు కుంభం సంపత్

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 : సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో బిజేపీ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ మచ్చలేని నాయకులు అని గుగ్గిళ్ల గ్రామ బిజెపి అధ్యక్షులు కుంభం సంపతి అన్నారు.ఆదివారం రోజున సంపతి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ పార్టీ మూడోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా కరీంనగర్ గడ్డపై బండి సంజయ్ ని బారి మెజారిటీతో గెలిపించాలని గుగ్గిళ్ల గ్రామంలో గుగ్గిళ్ల గ్రామ బిజెపి నాయకులు ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ఇంటింటా తిరుగుతూ,ప్రజలకు అవగాహన కల్పించారు. బిజెపి సీనియర్ నాయకులు చాడ వెంకట్ రెడ్డి,చిట్టి వంశీధర్,బీజేపీ గ్రామ నాయకులు,యువకులు పాల్గొన్నారు.



## చౌటుప్పల్ లో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ లో చేరిక

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 28 : చౌటుప్పల్ లో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆదివారం చౌటుప్పల్ పురపాలక పరిధిలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఎండి బాబా షరీఫ్, కొరగొని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మి, బండమీద మల్లేష్, బొడిగె అరుణ బాలకృష్ణ , సుల్తాన్ రాజు బిఆర్ఎస్ పార్టీనీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది. వారందరినీ పార్టీ కండువాలు కప్పి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వీరితోపాటు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల ఎంపీపీ తాడురి వెంకట్ రెడ్డి, జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మండల మున్సిపాలిటీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్,మొగుదాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అమరనాథ్ గెలుపు గాజువాక మలుపు

విశాఖపట్నం వార్త మిర్రర్ జిల్లా, గాజువాక నియోజకవర్గ పరిధి పెద్ద గంట్యాడ లో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి గారి ఆధ్వర్యంలో రెడ్డి UV సోదరుల ఆత్మీయ సమావేశం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ శ్రీ వైవి సుబ్బారెడ్డి గారు పాల్గొన్నారు.. ఆయనతోపాటు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ గారు, పార్లమెంట్ అభ్యర్థి ఝాన్సీ లక్ష్మి గారు, గాజువాక శాసనసభ్యులుతిప్పల నాగిరెడ్డి గారు, రెడ్డి కుల సంఘ నాయకులు, తదితరులు ఉన్నారు..

# బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని కాంగ్రెస్ విషప్రచారం చేస్తుంది

### వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్‌తో బిజెపి నేత ఆరుట్ల వెంకటేశ్ యాదవ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ దేశంలో, రాష్ట్రంలో, భువనగిరిలో ,ప్రజాధరణ చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు భారతీయ జనతా పార్టీపై విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు, అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, ఎస్సీ.ఎస్టీ.బీసీ.ఓబీసీ రిజర్వేషన్లు తీసిస్తారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రులు, విష ప్రచారం చేస్తున్నారని, 5 నెలల కాల పరిధిలోని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక, అబద్ధాలతో కాలయాపన చేస్తూ ప్రజల ముందు దోషిగా నిలబడ్డ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లో ప్రజాదరణ కోల్పోయిందని, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ తో ముఖాముఖిలో తెలిపారు, భువనగిరి పార్లమెంటు లో బూర నర్సయ్య గౌడ్ కు పార్టీలకు అతీతంగా మద్దతు తెలుపుతున్నారని అన్నారు. బూర నర్సయ్య గౌడ్ భువనగిరిలో భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని అన్నారు భారతీయ జనతా పార్టీ నారాయణపూర్ మండల ఉపాధ్యక్షులు ఆరుట్ల వెంకటేశ్ యాదవ్



# మెగా వైద్య శిబిరం

విశాఖపట్నం వార్త మిర్రర్ : శ్రీ శ్రీ శ్రీ కరక చెట్టు పోలమాంబ జాతర సందర్భంగా శ్రీ కరక చెట్టు పోలమాంబ అమ్మవారి సేవకులు మద్ది వారి కుటుంబ సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం లో ఓంన్ని ఆసుపత్రి, వి డెంటల్ ఆసుపత్రి మరియు డా. అగర్వాల్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యం తో ఉదయం 8-00 గంటలనుండి , పెద్ద వాల్తైర్, ఫ్రేండ్స్ యూనియన్ క్లబ్ కల్యాణ మండపం లో నిర్వహించడం జరిగింది . ఈ క్యాంపు లో రక్తపోటు , మధుమేహం,ఇ సి జి, పళ్ళ సమస్యలు, కంటి సమస్యలు మరియు సాధారణ పరీక్షలు సుమారు 200 వందల మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చెయ్యటం జరిగింది. ఈ వైద్య శిబిరం పెద్ద వాల్తైర్ గ్రామ అధ్యక్షులు చిల్ల రామారావు రెడ్డి, గ్రామ కార్యదర్శి దల్లి అప్పల రెడ్డి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు నీలారెడ్డి, బాపిరెడ్డి, సిహెచ్ రామిరెడ్డి, మద్ది వారి కుటుంబ సంఘము గౌరవఅధ్యక్షులు మద్ది అప్పలరెడ్డి, అధ్యక్ష, కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, లక్ష్మణ రెడ్డి ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారని వైద్య శిబిరం కో ఆర్డనేటర్ సినీయర్ ఫోటో జర్నలిస్ట్ యం. వి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## లాభాల స్వీకరణ దిశగా..

గత వారం దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలనే అందుకున్నాయి. ఆఖరిరోజు భారీ నష్టాలనే మూటగట్టుకున్నా.. ఓవరాల్‌గా మదుపరులు కొనుగోళ్లకు మద్దతు పలికారు. ఫలితంగా అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 641.83 పాయింట్లు ఎగిసి 73,730.16 వద్ద స్థిరపడింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 272.95 పాయింట్లు పుంజుకొని 22,419.95 దగ్గర నిలిచింది. ఈ క్రమంలో ఈ వారం కూడా ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణ దిశగా అడుగులు వేయవచ్చన్న అంచనాలున్నాయి. దీంతో పెట్టుబడుల ఉపసంహరణలకు వీలు కనిపిస్తున్నది. అయితే కొంతమేర కొనుగోళ్లకూ దిగవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కానీ మెజారిటీ విశ్లేషకులు.. సూచీలు అమ్మకాల ఒత్తిడికి లోను కావచ్చున్న సంకేతాలనే ఇస్తున్నారు. ఇక గ్లోబల్ స్టాక్ మార్కెట్లు, విదేశీ సంస్థాగత మదుపరుల పెట్టుబడులు, వివిధ అంతర్జాతీయ పరిణామాలు ఈ వారం మార్కెట్ తీరును నిర్దేశించనున్నాయి. చమురు మార్కెట్ తీరుతెన్నులు.. దేశీయ స్టాక్ మార్కెట్లను ఎక్కువగా ప్రభావితం చేయవచ్చన్న విశ్లేషణలూ వినిపిస్తున్నాయి. నిఫ్టీకి 22,200 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 21,900 మద్దతు స్థాయిగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట.



## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

మందమర్రి ఏప్రిల్ 28బీ వార్త మిర్రర్ ప్రతినిధి : బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల పట్టణ యువజన అధ్యక్షుడు బింగి ప్రవీణ్, నస్పూర్ పట్టణ యువజన అధ్యక్షుడు చెల్ల విక్రమ్, పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం బిఆర్ఎస్ ను వీడి బిజెపిలో చేరారు. వీరికి బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి సోగాల కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ లు పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# శిక్షణ తరగతులు కార్మికవర్గానికి ఉపయోగకరం

## ఎస్సిడబ్ల్యుయు రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య






మందమర్రి ఏప్రిల్ 28: వార్త మిర్రర్ ప్రతినిధి : సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో కార్మిక వర్గాన్ని చైతన్య పరిచేందుకు ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని,ఈ తరగతులు నూతన కార్మిక వర్గానికి ఎంతో ఉపయోగం పడతాయని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు.ఏఐటియుసి మందమర్రి, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్ బ్రాంచిల ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు ఆదివారం పట్టణంలోని ఎల్లందు క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉదయం సెషన్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బూర్జువ ట్రేడ్ యూనియన్లకు, విప్లవ సంఘమైన ఏఐటీయూసీకి ఉన్న ప్రాముఖ్యతను యూనియన్ ప్రతినిధులకు వివరించారు. అనంతరం వక్త డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ, కులం, మతం, మతోన్మాదం, రిజర్వేషన్లు కేంద్రంలో అమలవుతున్న హిందుత్వం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.అనంతరం రిటైర్డ్ పర్సనల్ అధికారి శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, సింగరేణి కార్మికులకు రావాల్సిన టెర్మినల్ బెనిఫిట్స్, కార్మిక యాక్ట్, కార్మికులకు వచ్చే వార్నింగ్ లెటర్స్, చార్జ్ షీట్లపై ఏ విధంగా సమాధానం ఇవ్వాలనే అంశాలను విశదీకరించారు. కార్మిక హక్కులను, చట్టాలను కాపాడేది కేవలం ఏఐటీయూసీ మాత్రమే అని స్పష్టం చేశారు.అనంతరం సాయంత్రం జరిగిన శిక్షణ తరగతులకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సాయంత్రం నిర్వహించిన శిక్షణ తరగతుల్లో వక్త సింగ్ నరసింగా రావు మాట్లాడుతూ, మేడే విశిష్టత, కార్మికులు, కార్మిక చట్టాలు, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు, కార్మిక హక్కులను ఏ రకంగా కాపాడుకోవాలి తదితర అంశాలపై క్లుప్తంగా వివరించారు. మరొక వక్త ఎండి యూసఫ్ మాట్లాడుతూ, సమాజ పరిణామ కారణంలో మార్క్సిస్టు తత్వశాస్త్రం, మూల సూత్రాల తదితర వాటిని క్లుప్తంగా వివరించారు. ఈ శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్ గా యూనియన్ నాయకుడు ఎండి అక్బర్ అలీ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శులు శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, ఆర్నకొండ ఆంజనేయులు, బ్రాంచ్ ఉపాధ్యక్షులు భీమనాదుని సుదర్శన్, ఇప్పకాయ లింగయ్య, తిరుపతి గౌడ్, కంది శ్రీనివాస్, సీనియర్ నాయకుడు చిప్ప నరసయ్య, అన్ని గనుల, విభాగాల పిట్ కార్యదర్శులు, మైన్ కమిటీ, సేఫ్టీ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్ సిబ్బంది, అన్ని కేటగిరీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి



మందమర్రి ఏప్రిల్ 28: వార్త మిర్రర్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం వలన ఆటో డ్రైవర్ల జీవితాలు దుర్భరంగా మారాయని, రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లు, వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆటో డ్రైవర్ యూనియన్ నాయకుడు మేడి రాజు కోరారు.ఈ మేరకు మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నివాసంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జీ దీపాదాస్ గుప్తా మున్షి చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఆటో డ్రైవర్ ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో డ్రైవర్ ఆదాయానికి గండి పడిందన్నారు. ఆదాయం లేకపోవడంతో ఆటో డ్రైవర్లు రోజువారి ఫైనాన్సు, ఆటో నెల వారి కిస్తీలు, అప్పులు కట్టలేక, భార్య, పిల్లలను పోషించలేక నరకయాత్ర అనుభవిస్తున్నారని, ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటివరకు రాష్ట్రంలో 50 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆటో డ్రైవర్లు ఆదుకోవాలని, 10 వేల రూపాయలు ఉన్న ఆటో ఇన్సూరెన్స్ ను వెయ్యి రూపాయలకు తగ్గించాలని, ఆటో డ్రైవర్ల కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, మహిళకు ఉచిత ప్రయాణ పథకం వలన ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడ్డ ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకొని, వారికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు దాసరి రాజకుమార్,దండిగారి శ్రీకాంత్, పొట్ట మధుకర్, ఎస్కే గౌస్, గోగు శంకర్, బొల్లు రవి, రేకుల కుమార్, పాయింట్ రవి, దాసరి వినోద్, రాము, రాజేశం లు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదం వలన ఇల్లు దగ్ధం అయి నష్టపోయిన బాధితులను పరామర్శించి, అండగా నిలబడిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య







ములుగు, ఏప్రిల్,28,వార్త మిర్రర్ : అగ్ని ప్రమాద స్థలాన్ని పరిశీలించి, తక్షణమే అధికారులకు ఆస్తి నష్టాన్ని అంచనా వేసి బాధితులకు న్యాయం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు.. బాధితులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంది, ఇల్లు దగ్ధం అయినవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం. ఆదివారం రోజున ములుగు మండల కొత్తూరు గ్రామం నందు అగ్ని ప్రమాదం జరుగగా అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశానికి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుల కుటుంబాలకు అండగా నిలిచి, వారికి నిత్యావసర సరుకుల కొరకు తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. అలాగే సూర్య అగ్ని ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి అగ్ని ప్రమాదంలో దగ్ధం అయిన ఇండ్లు, ఇంట్లో ఉన్న సామాన్లు పరిశీలించి సంబంధిత అధికారులకు వెంటనే నష్టాన్ని అంచనా వేసి నష్ట పరిహారం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే అగ్ని ప్రమాదంలో ఇండ్లు కోల్పోయిన కస్తూరి నాగార్జున మరియు కస్తూరి ఐలేష్ గార్లను వారి కుటుంబాలను ఓదార్చి, వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే పూర్తిగా దగ్ధం అయిన ఇండ్లను చూసి చలించి వారికి తన వంతు సహాయంగా రోజు వారి నిత్యావసర సరుకుల కొరకు ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే అగ్ని ప్రమాదంలో ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ద్వారా ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ దేవర్నేని నేపాల్ రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ కోశాధికారి ఆకుతోట అన్వేష్, మండల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి దేవేందర్ రావు, మండల్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, గ్రామ అధ్యక్షులు కోరే సుమన్, కాంగ్రెస్ నాయకులు విరమనేని రవీందర్ రావు, మెడ సమ్మి రెడ్డి, పెద్ద సమ్మిరెడ్డి, అక్కల మల్లయ్య మరియు జిల్లా, మండల యువజన నాయకులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్ గెలుపు కోసం ఎల్బీనగర్ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించిన అరుంధతి ఫౌండేషన్ చైర్మన్ తిరుమలేష్

ఎల్బీనగర్,28 ఏప్రిల్ : మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజక వర్గ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు, అరుంధతి ఫౌండేషన్ చైర్మన్, సామాజిక తత్వవేత్త అమరారపు తిరుమలేష్ ఓటర్లను కోరారు. ఆదివారం ఉదయం హయత్ నగర్ లోని కొలను శివారెడ్డి కాలనీ లో ఈటెల సతీమణి ఈటెల జమున తో కలిసి విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపినే దేశానికి శ్రీ రామ రక్ష ఎలాగో దేశానికి మోడీ నే రక్షణ కవచంగా నిలిచారని అన్నారు. పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన వ్యక్తి అయినటువంటి ఈటెల రాజేందర్ ను చట్ట సభలోకి పంపినట్లు అయితే మన ప్రాంతం అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకురాలు పాదూరి కరుణ, మాన్సూరాబాద్ కార్పొరేటర్ నరసింహారెడ్డి, మన్సూరా బాద్ మహిళా మోర్చ అధ్యక్షురాలు పోరెడ్డీ కవితారెడ్డి , పారంద సాయి,స్థానిక నాయకులు పాల్గొన్నారు.





## వాహన తనిఖీ లో పట్టుబడ్డ లక్ష 16 వేల నగదు స్వాధీనం టూ టౌన్ సీఐ నాగార్జున

మిర్యాలగూడ, ఏప్రిల్ 28:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని బైపాస్ రోడ్డు నంది పహాడ్ ఎక్స్ రోడ్ వద్ద పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఆదివారం ఉదయం టూ టౌన్ పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.1,16,000లను ఒంగోలు నుండి హైదరాబాద్ పోతుండగా నగదును స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా గుట్ట స్వామి అనే వ్యక్తి ఎలాంటి ఆధారాలు లేకుండా 140 గ్యాస్ స్టౌవ్ లను తీసుకొని దామరచర్ల వైపు నుండి హైదరాబాద్ వైపు వెళుతుండగా స్టౌవ్ లను కూడా స్వాధీనం చేసుకొని జిల్లా ట్రెజరీ ఆఫీస్ కు తరలించామని తెలిపారు. కేసు నమోదు చేశామని తెలిపారు. తనిఖీలలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున, ఎస్ఐ కృష్ణయ్య, హెడ్ కాన్స్టేబుల్ భిక్కులున్నారు.



## సంధ్యారాణి అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని పరామర్శించి ఆర్థిక సాయం చేసిన యెల్లెంల సంజీవరెడ్డి

భువనగిరి కేంద్రంలోని కస్తూరి హాస్పటల్లో సికిందర్ నగర్ గ్రామానికి చెందిన చిన్న బత్తిని జోసఫ్ గారి భార్య సంధ్య రాణి గారు అనారోగ్యంతో బాధపడుతున్నరాని తెలుసుకుని వారిని పరామర్శించి 5000/- రూ,, ఆర్థిక సహాయం అందించిన ఆలేరు నియోజకవర్గ నాయకులు మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్ల%శీ%ల సంజీవరెడ్డి గారు ఈ కార్యక్రమంలో సికిందర్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పసల ప్రదీప్,మోటకొండూరు మండల మాజీ ఉపసర్పంచ్ లా ఫోరమ్ అధ్యక్షులు ఎలిమినేటి జంగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్,మోటకొండూరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంతుల నవీన్ రెడ్డి,యాదాద్రి జిల్లా మీడియా కోఆర్డినేటర్ ఏకు సంతోష్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ ఎంపల్ల ఎల్లారెడ్డి,మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎరుకాల గణేష్,కార్తిక్,రమేష్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన వెంకటపూర్ మాజీ సర్పంచ్ తిరుపతి

మందమర్రి ఏప్రిల్ 28: వార్త మిర్రర్ ప్రతినిధి : మండలంలోని వెంకటపూర్ గ్రామపంచాయతీ బిఆర్ఎస్ తాజా మాజీ సర్పంచ్ కుమ్మరి తిరుపతి, వార్డు సభ్యులు జాడి తిరుపతి, సల్లూరి వెంకటస్వామి లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొట్టే సంపత్ కుమార్, శీలం చిన్నయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీని వీడి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే వివేక్ నివాసంలో వీరికి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తన తనయుడు, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ గెలుపుకు కృషి చేయాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, పార్టీ మండల నాయకులు బానోతు నీలయ్య, మరాఠీ శంకర్ లు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ దీపాదాస్ కు ఘన సన్మానం

మందమర్రి ఏప్రిల్ 28: వార్త మిర్రర్ ప్రతినిధి : మంచిర్యాల పట్టణానికి ఆదివారం విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి ని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నివాసంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి లు శాలువాతో సన్మానించి, ఘన స్వాగతం పలికారు. అదే విధం గా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, డిసిసి అధ్యక్షురాల కొక్కిరాల సురేఖ ల పెళ్లిరోజు పురస్కరించుకొని వారి దంపతులను కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందాం

**అప్పుడే కేంద్రంలో సుపరిపాలన సాధ్యం**

**ఖమ్మం ఎంపీ గా రఘురాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపిద్దాం**

**కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ సమావేశంలో మంత్రి పొంగులేటి**



సత్తుపల్లి: ఏప్రిల్,28, వార్త మిర్రర్ : ఈ సారి దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని గెలిపించుకుందాం అని, అందుకోసం అంతా హస్తం గుర్తుపై ఓటేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం సత్తుపల్లి లోని మాధురి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. బీ జే పీ పాలనలో దేశ పరువు, ప్రతిష్టలను విదేశాలకు తాకట్టు పెట్టారని విమర్శించారు. ఎనిమిది వందల మంది రైతులను పొట్టన పెట్టుకున్నారని అన్నారు. రాష్ట్ర విభజన హామీలను ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. మన మేనిఫెస్టో పై బీ జే పీ దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఏ నాడూ ప్రజలను, ఎమ్మెల్యే లను, కనీసం మంత్రులను కూడా పట్టించుకో లేదని తెలిపారు. ధనిక రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పులు కుప్పగా మార్చారనీ.. ఇకపై ఆయన్ను జనం నమ్మ బోరని అన్నారు.

**అర్హులందరికీ పథకాలు..**

ఆగస్టు 15 లోపు రైతుల రుణమాఫీ జరుగుతుందని, పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, రేషన్ కార్డులు, పింఛన్లు ఇతర హామీలన్నీ ప్రభుత్వం చిత్తశుద్ధి తో అమలు చేస్తుందని మంత్రి పొంగులేటి అన్నారు.







**రఘురాం రెడ్డిది సేవా కుటుంబం..**

దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కి రామ సహాయం రఘురాం రెడ్డి కుటుంబం సేవ చేస్తోందని అన్నారు. నా సొంతూరు నారాయణపురం సత్తుపల్లి పరిధిలోనే ఉందని, ఈ నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పవాళ్ళ దుర్గా ప్రసాద్, సీనియర్ నాయకులు మువ్వా విజయ బాబు, మద్దినేని స్వర్ణ కుమారి, సీపీఐ, సీపీఎం శ్రేణులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరాసే బిజెపిని ఓడించండి

**ఇండియా కూటమి అభ్యర్థినీ గెలిపించండి**

**ఎస్సీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్**



మందమర్రి ఏప్రిల్ 28: వార్త మిర్రర్ ప్రతినిధి : ఇండియా కూటమి బలపరిచిన పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని, కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే కుట్రలకు నాయకత్వం వహిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ కోరారు. పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో సింగరేణి ఎస్ అండ్ పిసి ఏరియా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ సమావేశం యూనియన్ డివిజన్ అధ్యక్షుడు గంట రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ,కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం దేశ సంపదకు సృష్టికర్తలు కార్పొరేట్లు అంటూ ఎర్రకోట నుండి ఇచ్చిన పిలుపే కార్మిక వర్గంపై తనకున్న నిర్లక్ష్యాన్ని తెలియజేసిందని ఆరోపించారు. ఆ పిలుపును అమలుకై పది సంవత్సరాల నుండి దేశ సంపదను మొత్తం వివిధ రూపాల్లో కొల్లగొడుతూ, కార్పొరేట్ల ఖజానాను నింపుతూ, దేశ ఎదుగుదలకు కార్పొరేట్ల ఆస్తులు పెరగడమే సూచికగా దేశ ప్రజలకు చూపిస్తున్నాడని విమర్శించారు. అదే విధంగా మొత్తం కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు కట్టు బానిసలుగా చేయడానికి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, వాటి స్థానంలో కార్పొరేట్ల అనుకూల లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగిందన్నారు. లెబర్ కోడ్ లు అమలు జరిగితే కార్మిక వర్గానికి 12 గంటల పని విధానం, పని భద్రత లేకపోవడం, కనీస వేతనాల అమలు కాకపోవడం మొత్తంగా బానిసత్వంలో కార్మిక వర్గాన్ని కార్పొరేట్ల దయ దక్షిణ్యాల పైన ఆధారపడే పరిస్థితిలోకి తీసుకుపోడానికి మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కార్పొరేట్లకు కారు చౌకగా కట్టబెడుతూ, బడుగు బలహీనవర్గల ప్రజలకు ఉండే రిజర్వేషన్లను సైతం తొలగించే చర్యలు ప్రధాని నరేంద్ర మోడీ చాలా ముమ్మరంగా చేస్తున్నాడని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని సైతం లేకుండా చేసి, దాని స్థానంలో మనుస్మృతిని తీసుకురావాలని, 400 సీట్లు అంటూ ప్రచారం చేసుకోవడం జరుగుతుందన్నారు. భూమి లోపల దొరికే ఖనిజాల నుండి మొదలుకొని అంతరిక్షం వరకు దేశంలోని ప్రతి సహజ వనరులను కార్పొరేట్ల కబంధ హస్తాలకు అందించడంలో రెడ్ కార్పొరేట్ పరుస్తున్న బిజెపి మోడి ప్రభుత్వానికి ఈ పార్లమెంటు ఎన్నికల్లో తగిన విధంగా గుణపాఠం చెప్పాలని, దేశంలోని వివిధ పార్టీలు కమ్యూనిస్టు పార్టీలతో సహా ఇండియా కూటమిగా ఏర్పడి బిజెపి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని లక్ష్యంతో ముందుకు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ అండ్ పిసి ప్రైవేటు సెక్యూరిటీ గార్డు కమిటీ కార్యదర్శి జిల్లా రాజు, కోశాధికారి దాసరి నరేష్, సహాయ కార్యదర్శి దుర్గం రవీందర్, కమిటీ సభ్యులు కూకట్ల శ్రీనివాస్, ఆర్ సుదర్శన్, చిప్పకుర్తి వెంకటేష్, మంద సతీష్, చిల్ల శంకర్, డి శ్రీనివాస్, ఆర్ తిరుపతి, యు మొగిలి, పి రాజు, కే శ్రీనివాస్, ఏ రాకేష్ లు పాల్గొన్నారు.






**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో.. అక్రమ నగదు, మద్యం పట్టివేతకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు ట్రైనింగ్**

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 28, వార్త మిర్రర్ : ఆదివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నియోజకవర్గ మరియు మండల స్థాయి ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి మరియు పోలీస్ సిబ్బంది శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ అన్ని చెక్పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలన చేయాలని ఆమె తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా నిరంతరంగా పరిశీలించాలని ఆమె తెలిపారు. ఎం సి సి లో ఎఫ్ ఎస్ టి, వి ఎస్ టి లో మోడల్ కండక్ట్ కోడ్ ఉల్లంఘించిన వారిపై తీసుకున్న చర్యలను నివేదికల అందించాలని ఆమె తెలిపారు. ఎటువంటి సంఘటననైనా సీసీ కెమెరాలు ద్వారా పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా డబ్బు మద్యం తదితర వస్తువులు పట్టుబడిన సందర్భంలో వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా చేయాలని ఆమె తెలిపారు. రాజకీయ పార్టీలు మీటింగ్స్, బ్యానర్లు మొదలైన సామాగ్రిపై వీడియో సర్వే లైన్స్ టీం రికార్డు చేయాలని ఆమె తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం ప్రజలు 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి ఉందని, 50 వేలకు పైబడి నగదుకు ఆధారాలు చూపించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్,ఎన్నకల లైజన్ అధికారి సంజీవరావు ,మరియు ఎస్ ఎస్ టి టీములు, ఎఫ్ ఎస్ టి టీములు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి**

**మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి**

**బిఆర్ఎస్ గెలుపుతోనే తెలంగాణకు న్యాయం**

**బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి**

నడిగూడెం, ఏప్రిల్,28(వార్త మిర్రర్) : బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తానని నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కోరారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ అన్నారు.మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకల్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలోనే కరువు వచ్చిందన్నారు.ఈ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్,ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు,నాయకులు అనంతుల ఆంజనేయులు,ఉపేందర్,దున్నా సుధాకర్,అనంతుల మహేష్, మేకల గంగరాజు,మహాలక్ష్మి ఎంపీటీసీలు మాజీ సర్పంచులు వివిధ హొదాలో ఉన్న పార్టీ బాధ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా కాంగ్రెస్ నేత ముద్దంగుల నరసింహ జన్మదిన వేడుకలు**

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : కాంగ్రెస్ నాయకులు ప్రజల పక్షపాతి ముద్దంగుల నరసింహ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు, కేకు కట్ చేయించి శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ ముద్దంగుల నరసింహ కు ప్రజాసేవ చేయాలని ఆలోచన, గొప్పదని అన్నారు నిత్యం ప్రజా సమస్యలపైనే ఆలోచిస్తూ ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిత్యం ప్రజలకు తెలియపరుస్తూ, ప్రజలతో కలివిడిగా తిరిగే నాయకుడని అన్నారు ఉప్పల లింగస్వామి, ముద్దంగుల నరసింహ ఇలాంటి జన్మదిన వేడుకలు ప్రజల మధ్యన మరెన్నో జరుపుకుంటూ ప్రజలకు సేవ చేయాలనే తన లక్ష్యం నెరవేరాలని , ప్రజలకు సేవ చేయాలనే తన లక్ష్యం ప్రజాప్రతినిధిగా ఎన్నికై ప్రజలకు సేవ చేసే అవకాశం ముద్దంగుల నరసింహకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి



**పెద్దమ్మ తల్లికి మంత్రి పొంగులేటి, రఘురాం రెడ్డి పూజలు**

పాల్వంచ: ఏప్రిల్ 28, వార్త మిర్రర్ : కొత్తగూడెంలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశానికి శనివారం సాయంత్రం వెళ్తూ.. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి పాల్వంచలోని పెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.







**రాష్ట్రంలో కెసిఆర్ ను గద్దె దింపిన విధంగా దేశంలో మోడీ పాలనకు చరమగీతం పాడాలి: మాజీ మంత్రి జానారెడ్డి**

మిర్యాలగూడ, ఏప్రిల్ 28:-( వార్త మిర్రర్) దేశంలో మోడీ పాలనకు చరమ గీతం పాడాలని కాంగ్రెస్ మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచార సభ రోడ్ షోలలో అభ్యర్థి కుందూరు రఘువీర్రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ లతో కలిసి ప్రచార సభలో మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి దేశ ప్రజాస్వామ్యాన్ని హరించే విధంగా పరిపాలన కొనసాగిస్తుందని ఇది దేశానికి చాలా నష్టమని, రాష్ట్రంలో నియంత కేసీఆర్ను దింపిన విధంగా దేశంలో కూడా బీజేపీ ప్రభుత్వాన్ని దించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ నల్గొండ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న తన కుమారుడు రఘువీర్రెడ్డిని ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని ప్రజలను కోరారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ దేశ ఎన్నికల చరిత్రలోనే అభ్యర్థి రఘువీర్రెడ్డికి అత్యధిక మెజారిటీని బహుమతిగా ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీకి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. డిసిసి అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ రఘువీర్రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్రానికే 40 సంవత్సరాల సుదీర్ఘ సేవలందించిన జానారెడ్డి తనయుడుగా రఘువీర్రెడ్డి బరిలో దిగారని, ఆయన వారసత్వంగా రఘువీర్ రెడ్డిని కూడా ఆదరించి ఎంపీ నియోజకవర్గ అభివృద్ధికి కూడా సహకరించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి రఘువీర్రెడ్డి మాట్లాడుతూ తనను పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించినట్లయితే జిల్లా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య యాదవ్, ధీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, దామరచర్ల ఎంపిపి నందిని రవితేజ, అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాల పార్టీ అధ్యక్షులు బాలునాయక్, గాజుల శ్రీనివాస్, నాయకులు కూరాకుల చిన్న రామయ్య, మాజీ జెడ్పిటిసి కూరాకుల మంగమ్మ, గాలం ఎంకన్న, బంటు గిరి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భగీరథ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## రాష్ట్ర సగర సంఘం తీర్మానం





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : మే 14వ తేదీన జరగనున్న శ్రీ శ్రీ సగర భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఘనంగా నిర్వహించాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ తీర్మానించింది. ఆదివారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని గచ్చిబౌలి అంజయ్య నగర్ లోని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఆ సంఘం కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అధ్యక్షతన జరిగింది. ఎన్నికల కోడ్ ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించని కారణంగా శ్రీ శ్రీ శ్రీ సగర భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ కమిటీలు మొదలుకొని జిల్లాల వారీగా ప్రత్యేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని కార్యవర్గ సమావేశం అన్ని జిల్లాలకు పిలుపునిచ్చింది. భగీరథ జయంతి ఉత్సవాలతో పాటు పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సగర విద్యార్థులకు ప్రోత్సాహకంగా ప్రతిభా పురస్కారాల ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించాలని సంఘం నిర్ణయం తీసుకుంది. ఈనెల 17వ తేదీన భద్రాచలంలో జరిగిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు భాగ్యనగరం నుంచి పాదయాత్రగా వెళ్లి భద్రాచలం కళ్యాణం ఉత్సవానికి అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులతో పాటు రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులను కార్యవర్గం సన్మానం చేసింది. భవిష్యత్తులో భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణోత్సవానికి సగరులే ప్రతి ఏటా పట్టు వస్త్రాలను సమర్పించే ఆనవాయితీని ప్రారంభించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర కార్యవర్గాన్ని విస్తరించడంతోపాటు యువజన సంఘం, మహిళా సంఘం పూర్తి కార్యవర్గాలను ఏర్పాటు చేయాలని, కాల పరిమితి పూర్తయిన జిల్లాలలో నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర సంఘం తీర్మానం చేసింది. తెలంగాణ సగర ఆత్మగౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్ తీసుకునే నిర్ణయాలను రాష్ట్ర సంఘం స్వాగతించింది. కోకాపేటలోని రెండు ఎకరాల ప్రభుత్వం అందజేసిన భూమిలో ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన ఎలాంటి చర్యలు ట్రస్టు తీసుకున్నా ఆ ట్రస్టు నిర్ణయాలను రాష్ట్ర సంఘం ఆమోదిస్తున్నట్లు కార్యవర్గం వెల్లడించింది. ఇతర అనేక అంశాలపై చర్చ జరిపిన రాష్ట్ర కార్యవర్గం భవిష్యత్తు ప్రణాళిక రూపొందించింది. ప్రత్యేకంగా రాష్ట్రంలో ఇతర ఏ కులాలు చేపట్టని విధంగా చేపట్టిన జనగణన కార్యక్రమం మధ్యలో నిలిచిపోయిందని, తిరిగి అన్ని జిల్లాల సహకారంతో ప్రారంభించి పూర్తి చేయాలని కార్యవర్గం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, ముఖ్య సలహాదారులు ఆర్. బి. ఆంజనేయులు సగర, సలహాదారులు కె.పి రామ్ సగర, రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమార స్వామి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, కార్యనిర్వాహక కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు మహిళా సంఘం అధ్యక్షులు స్రవంతి సగర, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు మర్క సురేష్ సగర, ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, కోశాధికారి సందుపట్ల సాయి గణేష్ సగర తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి పట్టిన మోడీ గ్రహణం వదలాలంటే.. లౌకిక శక్తులను గెలిపించాలి

## నేడు మిర్యాలగూడలో సీపీఎం పార్లమెంట్ స్థాయి విస్తృత సమావేశం



మిర్యాలగూడ, ఏప్రిల్ :-28 (వార్త మిర్రర్) : దేశానికి పట్టిన మోడీ గ్రహణం వదిలించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో మోడీ ప్రజల సంపదను కొద్దిమంది బడా వ్యాపారులకు అప్పజెప్పి దోచుకుతిన్నారని, ఇప్పుడు దొంగే దొంగ దొంగ అనే రీతిలో దయ్యాలు, వేదాలు అల్లుతూ మోడీ వ్యవహార%శీ% ఉన్నదని ఆరోపించారు. దేశంలో మోడీ పీడ తొలగించేందుకు ఇండియా కూటమి పనిచేస్తున్నదన్నారు. మోడీ మరోసారి గెలిస్తే రాజ్యాంగం పూర్తిగా రద్దు అవుతుందని, ప్రజాస్వామ్యం ఖుని అవుతుందన్నారు. రాముడి, మతం పేరుతో ప్రజల్లో ఐక్యతను దెబ్బతీసి రాజకీయకంగా లబ్ది పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. పెరిగిన నిత్యావసర సరుకుల, పన్నుల ధరలతో ప్రజలు అల్లడిపోతున్నారన్నారు.60 లక్షల కోట్ల విలువ చేసే ప్రభుత్వ రంగ సంస్థలు, కంపెనీలను కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పి ధారాదత్తం చేసారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మతం పేరిట మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. బీజేపీ లో చేరితే అంతా నిజాయితీ పరులు అవుతున్నారని, ఆ పార్టీలోనే అత్యధిక మంది అభ్యర్థులపై అవినీతి, అక్రమాలు, క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. 10 ఏండ్ల కాలంలో మోడీ దేశాన్ని అభివృద్ధి చేయకుండా అప్పుల్లో నెట్టారన్నారు. కేవలం మాటలతో కాలం వెళ్లదీసే బిజెపి ప్రభుత్వాన్ని ఈ ఎన్నికలో ఓడించాలన్నారు. ప్రజలు చైతన్యవంతులై పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ నెల 29 న మిర్యాలగూడలో పార్లమెంట్ స్థాయి సీపీఎం విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, రేమిడల పరుశురాములు, కోడిరెక్క మల్లయ్య, పాల్వాయి రాంరెడ్డి, దేవయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, బీఆర్ఎస్ లను ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి కాంగ్రెసును గెలిపిద్దాం : టీజేఎస్

మిర్యాలగూడ, ఏప్రిల్ :-28 (వార్త మిర్రర్) : బిజెపి, బి.ఆర్.ఎస్ లను ఓడించి ప్రజా ఆస్తులను ప్రజాస్వామ్యాన్ని కాపాడుతానని ఉపాధి కల్పనకు చర్యలు తీసుకుంటానని వాగ్దానం చేసిన ఇండియా కూటమికి చెందిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి గెలిపిద్దాం అని తెలంగాణ జన సమితి నల్గొండ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఆదివారం నల్లగొండ జిల్లా టీజేఎస్ కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఇండియా కూటమిని బలపరుద్దాం. కాంగ్రెస్ను గెలిపిద్దాం కర పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బి జె పి 2014 ఎన్నికలలో 100 స్మార్ట్ సిటీలు కట్టించి ఆ స్మార్ట్ సిటీలలో 100 ఫ్యాక్టరీలు పెట్టించి సంవత్సరానికి రెండు కోట్ల హిందూ యువకులకు ఉద్యోగాలు ఇస్తానని మోడీ గారు అన్నారు. 2024 వచ్చేసరికి అవన్నీ పక్కన పెట్టి మన హిందువుల పిల్లల పుస్తకాల ఫీజులపై 18 శాతం జీఎస్టీ పన్ను వసూలు చేస్తూ చివరికి మనం తినే బియ్యం ,పప్పు ధాన్యాలపై ,చచ్చిన శవానికి కప్పే గుడ్డపై కూడా 18 శాతం జీఎస్టీ పన్ను వసూలు చేసి ప్రజలను దివాలా తీసిన మోడీ ఆర్థిక నిర్వహణ వైఫల్యం చెంది, ఓట్ల కోసం విద్వేషాలను రెచ్చగొడుతున్నాడు. స్విస్ బ్యాంకు లో ఉన్న నల్లధనాన్ని తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు పంచుతా అన్నారు. స్విస్ బ్యాంకు లోని నల్ల ధనానికి ఇప్పుడు మోడీ కాపుల గా ఉన్నారు. విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని బిజెపి అమలు చేయలేదు. కృష్ణ జలాలలో తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన వాటాను దక్కకుండా చేస్తూ తెలంగాణ రైతులకు తీవ్రమైన నష్టం కలగజేశారు రైతు రుణమాఫీ చేయలే కానీ కార్పొరేట్లకు మాత్రం 25 లక్షల కోట్ల రూపాయల రుణం మాఫీ చేశారు. 2014లో 5.4% గా ఉన్న నిరుద్యోగం 20 23 డిసెంబర్ నాటికి 8.7% పెరిగింది. పెరిగిన నిరుద్యోగానికి మోడీ అమలు చేసిన నోట్ల రద్దు, జిఎస్టి అతి ముఖ్యమైన కారణాలని ఫోర్ బ్స్ సంస్థ చెప్పింది కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పది లక్షల ఉద్యోగ ఖాళీలు ఇప్పటివరకు భర్తీ చేయలేదు ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణతో మరిన్ని



ఉద్యోగాలు పోయాయి .దేశంలో డిగ్రీ పీజీ చదివిన ప్రతి ముగ్గురిలో ఒకరు ఉద్యోగం లేక ఖాళీగా ఉన్నారు. మోడీ అవినీతి అనకొండ అని నిరూపించిన మోడీ ఎలక్ట్రోరల్ స్కాం దేశంలోనే కాదు ప్రపంచంలోనే అతి పెద్దది. అసమానతలను పెంచే విద్వేషపు విశ్వగురువు లు కాదు ఇప్పుడు కావాల్సింది భావితరాలకు బ్రతుకు భరోసానిచ్చే భారత రాజ్యాంగ విలువలను కాపాడే ప్రజాస్వామ్యానికి జీవం పోసే రాజకీయాలను తెస్తున్న ఇండియా కూటమి గెలుపు ఇవాళ అందరికీ అవసరం అందుకే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు, కార్యదర్శి క్రాంతి కుమార్, ధీరావత్ వీర నాయక్, కర్నే కంటి కిరణ్ ,పగిళ్ల ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ఇన్చార్జి కట్ల జగనాదం టీజేఎస్ లో చేరినారు.

# బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డి గెలుపు కోసం మాజీ మంత్రి శశిధర్ రెడ్డి ప్రచారం




సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఎప్రిల్ 28....సనత్‌నగర్ అసెంబ్లీ బేగంపేట డివిజన్‌లోని వారి స్వంత బూత్ నం.37లో మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, బీజేపీ యువనేత మర్రి పురూరవ రెడ్డి సికింద్రాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి జి. కిషన్ రెడ్డికి మద్దతుగా భగవంతపురం ఏరియాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి సంక్షేమం కోసం కిషన్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అశోక్ యాదవ్, మహేష్, బాబు రావు, శ్రవణ్, శ్రీహరి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# దోస్త్ ఎవరికి దోస్త్....జంపాల రాజేష్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 28...రాష్ట్రం లో డిగ్రీ అడ్మిషన్స్ కోసం ఏర్పాటు చేసిన దోస్త్ కేవలం కార్పొరేట్, ఆటానామస్ కళాశాలలకే దోస్త్ గా మారిందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయని టిఎస్ఎఫ్ అధ్యక్షులు,రీసెర్చ్ స్కాలర్, ఓయూ జేఏసీ ఫౌండర్ జంపాల రాజేష్ ఆరోపించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో విద్యార్థులు ఒకపక్క ఎంసెట్ పరీక్షకు ప్రిపేర్ అవుతుంటే వారిని గందరగోళం లో పడేసాల ఎంసెట్ పరీక్ష కాకముందే దోస్త్ నోటిఫికేషన్ ఇవ్వడం వల్ల విద్యార్థులు ఎటు తేల్చుకోలేక పోతున్నారన్నారు. ఇలా ముందే దోస్త్ ఇవ్వడం వల్ల కార్పొరేట్, ఆటానామస్ కళాశాలు, హైదరాబాద్ లో వుండే కళాశాలల్లో ముందే సీట్లు నిండి గ్రామీణ ప్రాంత కళాశాలు పూర్తిగా నష్టపోతున్నాయన్నారు.ఎంసెట్ తరువాత దోస్త్ ఇస్తే విద్యార్థికి కొంత స్పష్టత వచ్చి డిగ్రీ లో సీటును ఉపయోగించుకుంటాడని, ప్రస్తుత సంవత్సరం విపరీతంగా ఎండలు ఉండడం, మే 13 న పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున మరియు చాలా యూనివర్సిటీ ల్లో ఇంకనూ 2,4 సెమిస్టర్ విద్యార్థులకు సెలబస్ పూర్తికాలేదన్నారు. వార్షిక ఆఫీలియేషన్ ప్రక్రియ పూర్తి కాక పోవడం, కొత్త కోర్సులు, పాత కోర్సుల మార్పులకు ఇంకనూ నోటిఫికేషన్ ఇవ్వనందున ఈ సారి దోస్త్ నోటిఫికేషన్ మే 15 తరువాత ఇవ్వాలన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ స్టేట్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ



సికింద్రాబాద్,వార్త మిర్రర్ ఏప్రిల్ 28.... సీఎం రేవంత్ రెడ్డిని తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ అధ్యక్షులు, ఓయూ పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్ వలిగొండ నరసింహ కలిశారు. ఈ సందర్భంగా వలిగొండ నరసింహ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ సమాజాన్ని చైతన్యం చేసి రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనను గద్దె దించిన విద్యార్థి, నిరుద్యోగ, యువత, జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో క్రియాశీలకంగా పని చేస్తామన్నారు.యూనివర్సిటీల విద్యార్థులుగా, స్కాలర్స్ గా ,కేంద్ర ప్రభుత్వ ఫెలోషిప్లు ఇవ్వకుండా, కేంద్రం లో ఉండే రైల్వే వంటి సంస్థల్లో ఉద్యోగ నియామకాలు జరపక నిరుద్యోగులుగా మిగిలిపోయిన యువత అందరం కేంద్ర నియంతృత్వ బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన బాధ్యత మనపైన ఎంతో ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విద్యార్థి ,నిరుద్యోగ యువత అందరం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించుకోవడం కోసం క్రియాశీలకంగా పనిచేసి ప్రజలను చైతన్యవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.



# ముగిసిన పోచమ్మ గుడి విగ్రహం ప్రతిష్టాపన ఉత్సవాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 28 : రాయికల్ మండలం లోని ఒడ్డెలింగాపూర్ గ్రామంలో నిర్మితమైన పోచమ్మ ఆలయంలో ఆదివారం నాడు పోచమ్మ, పోతు రాజు, బలిపీఠం, సారలమ్మ, నీరలమ్మ, విగ్రహాల ప్రతిష్ట ఉత్సవాలు వైభవంగా జరిగాయి. పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో వేములవాడ వేదపండితులు కె.రాజేంధర్ శర్మ పర్యవేక్షణలో ప్రతిష్టాపన ఉత్సవాలలో భాగంగా ఆదివారం మూల విగ్రహాలను ఆలయంలో ప్రతిష్టించారు . అనంతరం శాంతి కళ్యాణం, బలిహరణం అన్నదానం నిర్వహించారు . అమ్మ వారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాలకుర్తి రవి, నాయకులు అను పురం రాజన్న, సింగిల్ విండో డైరెక్టర్ నాగుల మల్లయ్య, యాచమనేని దీపక్ రావు, గడ్డం రాజారెడ్డి, సూర పాపయ్య, భక్తులు, గ్రామస్తులు, అర్చకులు చొప్పకట్ల కార్తీక్, నందగిరి భాను, గోవిందుల శ్రీనివాస్, యస్.పి.రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాది పై శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ::: గొప్ప సువర్ణ అవకాశం.




ములుగు, ఏప్రిల్, 28,వార్త మిర్రర్ : జిల్లా లోని మహిళకు, యువతకు జీవనోపాధి కల్పించి, ఆర్థికంగా ఎదగాలనే ఆలోచనతో వారికి నచ్చిన వివిధ రంగాలలో స్వయం ఉపాది పై శిక్షణా తరగతులు ఏర్పాటు చేయనున్న ట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా వారి ఆధ్వర్యం లో హనుమకొండ జిల్లా లో హసనపర్తి గ్రామం లో గ్రామీణ స్వయం ఉపాది శిక్షణ సంస్థ వారు ఈ కార్యక్రమాని నిర్వహిస్తున్నారు. ములుగు జిల్లా నుండి శిక్షణా తరగతులకు వెళ్ళే వారికి ఎలాంటి రవాణా ఖర్చు లేకుండా ములుగు నుండి హసనపర్తి వరకు తగు ఏర్పాట్లు చేయుచున్నారు. శిక్షణా కాలం పూర్తి అయ్యే వరకు భోజనం, ఉండటానికి వసతి, పూర్తిగా ఉచితంగా సంభందిత సంస్థ ఏర్పాట్లు చేయనున్నారని పేర్కొన్నారు. ఈ స్వయం ఉపాధి శిక్షణ పొందుటకు ఆసక్తి కలిగిన వారు తేది.10.5.2024 లోగా కలెక్టరేట్ కార్యాలయం లోని E2 సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ ఎం. అనిల్ కుమార్ సెల్ నెంబర్ 9194930383 దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. సహకార సమాచారం కొరకై మీ సమీప వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు ఫోన్ ద్వార గాని లేదా రైతు వేదికలలో వ్యక్తిగతంగా గాని సంప్రదించగలరని కలెక్టర్ కోరారు. ఈ ఉచిత శిక్షణా తరగతులకు హాజరైన వారికి సర్టిఫికెట్ బహు కరించబడునని, ఈ సర్టిఫికెట్ ద్వార బ్యాంకు లోన్ పొందుటకు అవకాశం కలదని తెలిపారు.



# బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కృష్ణా రెడ్డి గెలుపు ఖాయం

నడిగూడెం,ఏప్రిల్,28(వార్త మిర్రర్) : బిఆర్ఎస్ నల్గొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి గెలుపు కాంక్షిస్తూ మండల కేంద్రం లో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, కోదాడ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్, ఎంపీ అభ్యర్థి కృష్ణా రెడ్డి, పాల్గొన్న రోడ్డు షో కార్యక్రమం కు మండలం లోని రామాపురం గ్రామం నుండి 200 మంది పార్టీ కార్యకర్తలు తరలి వెళ్ళారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు.ఆరు గ్యారంటీ లతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ లు అమలు చేయడం లో పూర్తిగా విఫలం అయిందన్నారు. నల్గొండ ఎంపీ గా కృష్ణా రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో సింగల్ విండో డైరక్టర్ చిన కోటిరెడ్డి ,నాగిరెడ్డి, శంకర్,రామకృష్ణ, వెంకట రెడ్డి, రామారావు, వీరారెడ్డి, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# ఆరోగ్యం మీది శ్రద్ధ మళ్ళీ - వెనక్కు వెళ్ళేలా చేస్తుంది. ఇప్పుడు అంతా రాగి వస్తువుల్లోనే నీటిని తాగేందుకు అందరూ ఇష్టపడుతున్నారు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : రాగి పాత్రల్లో నిల్వ ఉన్న నీరు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇక రాగి సీసాలు మంచి ప్రాచుర్యం పొందాయి. ప్లాస్టిక్ బాటిల్స్ కి ప్రత్యామ్నాయంగా వాడుతున్న వీటిలో నీటిని తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం. రాగి సీసాలో నీళ్ళు ఆరోగ్యాన్ని పెంచుతుంది. ఎర్ర రక్త కణాల స్థాయిని పెంచుతుంది. అలాగే ఎముకలకు బలాన్నిస్తుంది.ఇది కొల్లాడెన్ ఉత్పత్తిని పెంచుతుంది. రోగనిరోధక వ్యవస్థను పెంచుతుంది.హానికరమైన బ్యాక్టీరియాను, వైరస్ లను చంపడంలో సహాయపడుతుంది. యాంటీమైక్రోబయల్ లక్షణాలను రాగి కలిగి ఉంటుంది.మజ్జిగను తీసుకుంటే కడుపులో చల్లని ఫీలింగ్ కలుగుతుంది.. వేసవిలో ఇలా ట్రై చేయండి.రాగి సీలాలు నీటిని సహజంగా చల్లగా, రిఫ్రెష్ గా ఉంచుతాయి. నీటిని ఎక్కువగా తీసుకోవడానికి ఇది మరో కారణం.రాగిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలున్నాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. లైట్ థెరపీ శరీరంలో చాలా మార్పులకు ఇది అవసరం.. ముఖ్యంగా నిద్రకు..! ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. వృద్ధాప్యాన్ని నెమ్మదించేలాస్తుంది. మెదడు ఆరోగ్యాన్ని పెంచుతుంది. తెలివితేటలు కూడా పెరుగుతాయి.థైరాయిడ్ పనితీరును కూడా మెరుగుపరుస్తుంది.బరువు తగ్గడంలోనూ రాగి పాత్రలు జీర్ణ క్రియను పెంచి, బరువు తగ్గేలా చేస్తాయి.

**సేకరణ: వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్**

# జమ్మూకశ్మీర్ రీ-ఆర్గనైజేషన్ బిల్లు.. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఎన్నికలు సాధ్యమేనా?



**మొన్న కేంద్ర హెూం శాఖామాత్యులు అమిత్ షా లోక్‌సభలో ఒక బిల్లును ప్రవేశ పెట్టారు. అదే జమ్మూకశ్మీర్ రీ-ఆర్గనైజేషన్ బిల్లు. నరేంద్ర మోదీ ప్రభుత్వం 2019లో రాజ్యాంగంలో 370 ప్రకరణం రద్దుచేసి దాని కింద పొందుపరిచిన జమ్మూకశ్మీర్ రాష్ట్రానికి ఉన్న ప్రత్యేక హెూదాను తొలగించింది. ఆ సందర్భంగా ఆ రాష్ట్రాన్ని జమ్మూకశ్మీర్, లద్దాఖ్ అని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన విషయం తెలిసిందే. అప్పటినుంచి ఆ ప్రాంతాలు లెఫ్టినెంట్ గవర్నర్ పరిపాలనలో ఉన్నాయి. ఆ తర్వాత అక్కడ ప్రజాస్వామ్య ప్రక్రియను పునరుద్ధరించే దిశగా మొన్న రీ-ఆర్గనైజేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అంటే అక్కడ చట్టసభలను ఏర్పాటు చేయాలని ఆ బిల్లు ఉద్దేశం. అది హర్షణీయమైన చర్యగానే చూడాలి. అయితే ఆ బిల్లులో పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో కూడా ఎన్నికలు జరపాలన్న అంశాన్ని చేర్చడం చర్చనీయాంశమైంది.**

ఇక్కడ క్లుప్తంగా చరిత్ర గురించి చెప్పాలి. మనకు బ్రిటిష్ వారు స్వాతంత్ర్యం ప్రకటించినప్పుడు రాజవంశీకుల అధీనంలో ఉన్న సంస్థానాల విషయం ఏమీ తేల్చకుండా వారి ఇష్టానికి వదిలేసింది. అంటే ఈ సంస్థానాలు స్వతంత్రంగా ఉండవచ్చు లేదా భారత్‌లో కానీ పాకిస్థాన్‌లో కానీ చేరవచ్చు. ఉదాహరణకు హైదరాబాద్ కేంద్రంగా ఉన్న నిజాం పాకిస్థాన్‌లో చేరాలనుకున్నాడు. అది చారిత్రక సత్యం. అలాగే జమ్మూకశ్మీర్ అనేది మహారాజ హరిసింగ్ ఆధీనంలో ఉన్నది స్వాతంత్ర్యం వచ్చేనాటికి. హరిసింగ్ స్వతంత్రంగానే ఉంటాను గానీ ఏ దేశంలోనూ చేరను అని తీర్మానించుకున్నారు. అయితే అక్కడ ముస్లింలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలు తిరుగుబాటు చేశాయి హరిసింగ్‌కు వ్యతిరేకంగా. అప్పుడు ఆయన భారత ప్రభుత్వ సహాయాన్ని అర్థించాడు. భారత ప్రభుత్వం సహాయం కావాలంటే ఆయనను భారతదేశంలో చేరమని ప్రతిపాదించింది అప్పటి ప్రభుత్వం.

ఆ సూచన మేరకు హరిసింగ్ భారతదేశ సార్వభౌమత్వాన్ని అంగీకరిస్తూ ఒక ఒప్పందం చేసుకున్నారు. ఆ ఒప్పందం ప్రకారం రక్షణ, విదేశీ వ్యవహారాలు, సమాచారం వంటి అంశాల మీద అధికారాలు భారత ప్రభుత్వానికి బదలాయించడం జరిగింది. అయితే ఆ రాష్ట్రానికి ఒక ప్రత్యేక స్థానాన్నిచ్చింది భారత ప్రభుత్వం. అక్కడ ఆ రాష్ట్రానికి చెందని భారతీయులు ఆస్తి కొనుగోలు చేసే అవకాశం లేదు. వారికొక రాజ్యాంగం, ఒక జెండా గట్రా ఉండేలా చేసింది ఆ ఒప్పందం కిందనే. క్రమేపీ జమ్మూకశ్మీర్ భారత భూ భాగంలో విడదీయరాని విధంగా కలిసిపోయింది. అయితే మహారాజు హరిసింగ్ మీద జరిగిన తిరుగుబాటు సందర్భంగా జమ్మూకశ్మీర్‌లోని కొంత భూ భాగం పాకిస్థాన్ ఆక్రమణలోకి వెళ్లింది. అదే ప్రస్తుతం పాక్ ఆక్రమిత కశ్మీర్‌గా గుర్తింపు పొందిన ప్రాంతం. ఇది పాకిస్థాన్ ఆధీనంలో ఉన్నదనేది ఎవరూ కాదనలేని వాస్తవం. కానీ, మనం మాత్రం అది భారత భూ భాగమే అని అంటున్నాం.

పాక్ ఆక్రమిత కశ్మీర్, భారత ఆధీనంలోని కశ్మీర్ భూ భాగాల మధ్య ఉన్నదాన్ని వాస్తవ ఆధీన రేఖగా పిలుస్తారు. ఆ వాస్తవ ఆధీనరేఖ దాటి మనం అటు వెళ్లం, వాళ్లు ఇటు రారు. ఆ రేఖను దాటి అవతలికి వెళ్లి పాకిస్థాన్ సైన్యానికి బందీగా చిక్కిన అభినందన్ వర్ధమాన్ అనే భారత వాయుసేన పైలెట్ పేరు నేడు ఎంతమందికి గుర్తుందో కానీ, ఆనాడు దేశం అంతా కూడా వర్ధమాన్ సురక్షితంగా స్వదేశం రావాలని ప్రార్థించారు. మన ప్రార్థనలు ఫలించి ఆయన క్షేమంగా తిరిగివచ్చారు. మళ్లీ చెక్కుచెదరని, మొక్కవోని స్థయిర్యంతో ఆయన వాయుసేన విధుల్లో చేరారు. యావత్ దేశం హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నది. ఈ రేఖకు అటూ ఇటు ఇరుసైన్యాలు మోహరించి ఉంటాయి.


కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లు ప్రకారం.. జమ్మూకశ్మీర్‌కు అసెంబ్లీ సీట్ల పునర్విభజనతో పాటు, పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతానికి కూడా కొన్ని సీట్లు కేటాయించారు. అది భారత భూభాగమే కావున అక్కడ కూడా ఎన్నికలు జరుపుతామని కేంద్రం అంటున్నది. మన ఆధీనంలో లేని ప్రాంతంలో మనం ఎలా ఎన్నికలు జరుపుతామనేదే ఇప్పుడు చర్చనీయాంశమైంది. కొద్దిరోజుల్లో పార్లమెంటుకు ఎన్నికలు జరగనున్న తరుణంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాక్ ఆక్రమిత కశ్మీర్లో ఎన్నికలు జరుపుతామని పార్లమెంటులో ప్రకటించటం ఇరుదేశాల మధ్య కొత్త వివాదాన్ని లేవనెత్తే ప్రయత్నంగా చూస్తున్నారు విశ్లేషకులు. మనకు హక్కున్నప్పటికీ మన ఆధీనంలో లేని దాన్ని తిరిగి పొందాలంటే దౌర్జన్యంగా లాక్కోవాలి. అలా చేస్తే అవతలి వారు ఊరుకోరు కదా? అందువల్లనే తగాదాలు వస్తుంటాయి. రెండు సైన్యాల మధ్య తగాదా అంటే యుద్ధమే అనుకోవాలి కదా! అణ్వాయుధాలు కలిగి యుద్ధం చేసిన చరిత్ర ఉన్న ఇరుదేశాల మధ్య ఘర్షణ అంటే అది రెండువైపులా అలజడి, ఆందోళన కలిగించే అంశం అనటంలో సందేహం లేదు.

పాక్ ఆక్రమిత కశ్మీర్ మహారాజు హరిసింగ్ రాజ్యంలోని అంతర్భాగమే. అది తిరుగుబాటు ద్వారా పాకిస్థాన్ ఆధీనంలో ఉందిగానీ హరిసింగ్‌తో జరిగిన ఒప్పందం ప్రకారం ఆ ప్రాంతం మనదే అన్నది మన వాదన. వాదన ఎలా ఉన్నప్పటికీ వాస్తవంగా అది మన ఆధీనంలో లేదు. ప్రతిపాదిత అసెంబ్లీలో ఆ ప్రాంతానికి కూడా కొన్ని సీట్లు కేటాయించటం వరకు సరే. ఆ ప్రాంతం మనది కాబట్టి అక్కడ కొన్ని సీట్లు కేటాయించటం సమంజసమే. అట్లా చెయ్యకపోతే దానిమీద మనం హక్కును వదులుకున్నట్టుగానే భావించే ప్రమాదం ఉన్నది. కశ్మీర్‌లో ఎన్నికలు జరిగినా, ఆ సీట్లు అలాగే ఖాళీగా ఉంటాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు కేటాయించిన సీట్లు అలాగే ఖాళీగా ఉంటాయి. అత్తారింటికి దారేదిలో సునందకు చెందిన షేర్లూ కుర్చీ అలాగే ఎవరూ కూర్చోకుండా ఖాళీగా ఉంచినట్టు. ఏదో ఒకరోజు తిరిగి రాకపోతుందా అన్న ఆశ ఉంది అక్కడ. మనం కూడా సెంటిమెంటల్‌గా ఆ సీట్లను ఖాళీగా ఉంచటం వరకు ఓకే. మనది కాబట్టి మన ఆధీనంలో లేకపోయినా అక్కడికి పోయి ఎన్నికలు జరుపుతామనుకోవటంలో సెంటిమెంటల్ అంశం కాస్తా మెంటల్ అంశంగా మారి లేనిపోని అనర్థాలకు దారితీసే ప్రమాదం ఉన్న విషయాన్ని మనం మరువరాదు!

ఎందుకంటే పాకిస్థాన్ ఆధీనంలో ఉన్న భూ భాగంలో మనం ఏ విధంగా ఎన్నికలు జరుపుతాం?ఆ భూమి మనదే అనటం ఒక ఎత్తు. అక్కడికి పోవాలనుకోవటం మరో ఎత్తు. అక్కడికి పోయే అవకాశం లేకపోయినా అక్కడ కూడా ఎన్నికలు జరుపుతామనటం ఉత్తర కుమార ప్రగల్భాలు అనుకోవాలి. ప్రగల్భాలతో సరిపెడితే సరే. అంతవరకూ ఏ ఇబ్బంది లేదు. కానీ పార్లమెంటుకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ఎన్నికల సమయానికి ప్రభుత్వానికి సాధించామని చెప్పుకోవటానికి ఏ అంశమూ లేక ఏదో చేశామని చూయించుకోవటానికి ఏదైనా సాహసానికి దిగితే అది ఇరుదేశాల మధ్య తీవ్ర సమస్యగా పరిణమించే ప్రమాదం ఉన్నది. ఇదే విజ్ఞులను, విశ్లేషకులను, పరిశీలకులను భయపెడుతున్నది.

అంతర్గత విషయాలను విదేశీ వ్యవహారాలు ప్రభావితం చెయ్యటమనేది ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు కొత్తేమీ కాదు. 1971లో పాకిస్థాన్ యుద్ధం చేసి బంగ్లాదేశ్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన తర్వాత మన పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో ఆ సంఘటన ప్రభావం చాలా ఉన్నది. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీని అపరకాళితో పోల్చింది యావత్ భారతదేశం. నేటి బీజేపీ ప్రభుత్వానికి ఇప్పటిదాకా అంశం ఏదీ లేదు ప్రజలకు చూయించుకోవటానికి.

బీజేపీకి ఉన్న అంశాలన్నీ అనుత్పాదక అంశాలే. అయోధ్యలో మందిర నిర్మాణం కానీ, నూతన పార్లమెంటు భవన నిర్మాణం కానీ, 370 అధికరణం రద్దు గానీ, చంద్రయాన్-3 విజయం కానీ ప్రజల జీవితాన్ని ప్రభావితం చేసే ఉత్పాదక అంశాలు కావు. భావోద్వేగ అంశాలే కానీ, దేశ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచామని చెప్పుకోవటానికి పనికొచ్చే అంశాలు కాదు. అటువంటి సందర్భాల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే అవకాశం ఉన్న అంశం ఇది. అందుకే ప్రజాభిప్రాయం స్థిరంగా నిలిచి ప్రభుత్వ ఆలోచనకు బ్రేకు వేసేదిగా ఉండాలి. ఇరు దేశాల మధ్య ఇప్పుడున్న సమస్యలు చాలు. కొత్త సమస్యలు అవసరం లేదు. రెండువైపులా ప్రజలు శాంతినే కోరుకుంటున్నారు. అమెరికా, ఇంగ్లాండ్ లాంటి దేశాల్లో నివసించే భారతీయులు, పాకిస్థానీయులు ఎంతో స్నేహపూర్వకంగా ఉంటారు. ఇద్దరి మధ్య సంబంధ బాంధవ్యాలను నెలకొల్పే ఉమ్మడి అంశాలు ఎన్నో ఉన్నాయి. వాటిని పెంపొందిద్దాం. సుహృద్భావ వాతావరణం కోరుకుందాం.



# రెండో గొంతు

మనదైనది ఏదో వ్యక్తం చేయడానికి మనదైన భాష ఒకటి ఉండాలనుకుంటాం. కానీ భాష చిత్రమైంది. ఒక్కోసారి అనుకున్న మాట వెంటనే తట్టదు. ఇంకో సందర్భంలో ఆ ఒక్కమాటకు పది మాటలు కనబడి గందరగోళ పరుస్తాయి. రెండు సందర్భాల్లోనూ మనిషి మూగ కావడం గమనార్హం. ఇదంతా భాష సమస్య కాదేమోబీ మన లోపలి భావానికి అనుగుణంగా భాష మనల్ని ఇలా ఒంటరిగా మాట తోడులేకుండా నిలబెట్టే స్థితిని కల్పిస్తుందేమో! భావం అనేది చాలా సంక్లిష్టమైంది కదా మరి! దాన్ని భాషలోకి తేవాలని అనుకున్నప్పుడు, ఎంతో తెలుసు అనుకున్నది కూడా, ఏ కొసను అందుకోవాలో తెలియక తికమక పరుస్తుంది. ఒక తేనెతుట్టె ఏదో లోపల కదిలినట్టయి గందరగోళం తలెత్తుతుంది. అనుకున్న వ్యక్తీకరణ గాడి తప్పుతుంది. భావాన్ని వ్యక్తపరచడానికి ఏ భాష అయితే కావాలో అదే అవరోధంగా మారడం తమాషా కదా! మరి దానికేమిటి దారి? సంజ్ఞలైతే పనికిరావు. కాబట్టి మళ్లీ భాషే దిక్కు. పోనీ, ఇంకేదో భాష అయితే? అందులో మనకు అంతగా ప్రవేశం లేనిదైతే? ఒక్కోమాటా వాక్యంగా పేర్చుకునేదైతే? నిజంగా అలా రాయడం సాధ్యమా? ప్రపంచ సాహిత్యంలో పేరెన్నికగన్న కొందరు రచయితలు ‘తమది కాని’ భాషలో సాహిత్యం సృజించారు. 1978లో బేస్‌బాల్ గేమ్ చూస్తున్నప్పుడు, ఆటగాడు బంతిని బలంగా కొట్టిన బ్యాట్ శబ్దం టోక్యో శివార్లలోని ‘జింగు’ స్టేడియం మొత్తం ప్రతిధ్వనించిన ఒకానొక క్షణాన ఇరవైల్లో ఉన్న హరూకీ మురకామీకి ఉన్నట్టుండి తానూ రాయగలనని అనిపించింది. ఆ క్షణం ఆయనలో ఏదో ఎల్లలు లేని సృజనావేశం తన్నుకొచ్చింది. దాన్ని అలాగే పోనీయకుండా కొన్ని నెలలు శ్రమించి, రాత్రుళ్లు కుస్తీపట్టి జపనీస్ భాషలో మొదటి నవల రాయడానికి ప్రయత్నించాడు. అంతా అయ్యాక చదివితే ఆయనకే నచ్చలేదు. దీనికి కారణం %--% తన మాతృభాషలో ‘పశువుల కొట్టంలో పశువులు క్రిక్కిరిసినట్టుగా’ ఆలోచనలు రొద పెట్టడమే! దీనివల్ల ఉక్కిరిబిక్కిరికి లోనయ్యాడు. ‘ఒకరి భావాలను అలవోకగా ఒక క్రమంలో పెట్టడం గురించి మాట్లాడటం సులభమేగానీ, అలా చేయడం అంత సులభం కాదు. బొత్తిగా అప్పుడే రాయడం మొదలుపెట్టిన నా లాంటివాడికి అది మరింత కష్టం. కొత్తగా మళ్లీ ప్రారంభించడానికి, నేను చేయాల్సివచ్చిన మొదటి పని నా రాతప్రతుల కుప్పనూ, ఫౌంటెన్ పెన్ నూ వదిలించుకోవడం! అవి నా ముందు ఉన్నంతసేపూ నేనేదో ‘సాహిత్యం’ లాంటిదాన్ని రాస్తున్నట్టనిపించింది. వాటి స్థానంలోకి నా పాత అలవెటీ టైప్‌రైటర్‌ను అల్మారా లోంచి తెచ్చాను. తర్వాత, ఒక ప్రయోగం లాగా, నా నవల ప్రారంభాన్ని ఇంగ్లీష్‌లో రాయాలని నిర్ణయించుకున్నాను. ఎటూ ఏదైనా కొత్తగా ప్రయత్నించాలనుకున్నప్పుడు ఇలా ఎందుకు చేయకూడదనిపించింది?’ అంటూ మురకామీ తాను తన జపనీస్‌ను కాదని ఆంగ్లంలో రాయడానికి పూనుకోవాల్సి వచ్చిన నేపథ్యం చెబుతాడు. అయితే, ఆంగ్లం ఆయనకేమీ మంచినీళ్ల ప్రాయం కాదు. ఈ భాష పరిమితి వల్ల సంక్లిష్ట వాక్యాలు రాయడం కుదరదు. ఆ ఉన్న కొద్దిపాటి పదసంపద, వ్యాకరణాలనే ప్రతిభావంతంగా ఉపయోగించుకోవాలి. ‘మై కిచెన్ టేబుల్ ఫిక్షన్ ’ ధోరణిగా వర్ణించే ఆయన రచనలు అలా మొదలయ్యాయి. ఈ ధోరణిలో వచ్చిన ‘హియర్ ద విండ్ సింగ్’ నవలిక మురకామీని అమాంతం పైకి ఎత్తేసింది. కృత్యాదిలోనే మురకామీ అవస్థ పడ్డాడు. కానీ ఝుంపా లాహిరిది ఇంకో కథ. లండన్ లో పుట్టి, అమెరికాలో పెరిగిన భారత(బాంగ్లా) సంతతి ఝుంపా ‘ఇంటర్‌ప్రిటర్ ఆఫ్ మాలడీస్’ నవలకు ‘పులిట్జర్’ గెలుచుకుంది. ‘నేమ్‌సేక్’తో మరింత పేరొచ్చింది. ఉన్నట్టుండి తన నలభై ఐదేళ్ల వయసులో ఇటాలియన్ లో రాయాలని నిర్ణయించుకుంది. కొత్త భాషలో రాయడంలో ఒక స్వేచ్ఛ ఉంది అంటారామె. ‘పర్ఫెక్టుగా ఉండనక్కరలేని స్వేచ్ఛ’. న్యూయార్క్‌లో కొన్ని ఇటాలియన్ పాఠాలు విన్న అనుభవం ఉంది. కానీ ఆ భాష కోసమే 2015లో ఆమె కుటుంబంతో సహా రోమ్‌కు వెళ్లి, కొన్నేళ్లు ఉండివచ్చింది. తర్వాత మూడు పుస్తకాలు ఇటాలియన్ లో వెలువరించింది. తర్వాత అవి ఆంగ్లంలోకి వచ్చాయి. సహజంగానే ఇటాలియన్ లో రాయడమేంటని చాలామందే ఆమెను ప్రశ్నించారు. ఒక్కొక్క పదం, వాక్యం ద్వారా వ్యక్తీకరణను కూడగట్టుకొని కొత్త లోకపు ద్వారంలోకి ప్రవేశించినట్టుగా అనుభూతి చెందానంటుంది. పాత, కొత్త ప్రపంచాల మధ్య అదొక సవాలు కూడా! ‘ఇటాలియన్ భాష నా జీవితాన్నేమీ మార్చలేదుబీ అది నాకు రెండో జీవితాన్ని ఇచ్చిందిబీ మరో అదనపు జీవితం’. తన అసంబద్ధ రచన ‘వెయిటింగ్ ఫర్ గోడో’ ద్వారా ఖ్యాతినొందిన శామ్యూల్ బెకెట్ పుట్టుకతో ఐరిష్‌వాడు అయినప్పటికీ ఫ్రెంచ్‌ను తన రచనాభాషగా ఎంచుకున్నాడు. దానికి ఆయన చెప్పిన కారణాలు సాధారణంగా రచయితలు కోరుకునే లక్షణాలకు పూర్తి విరుద్ధమైనవి. తన మాతృభాషకు దూరం కావడం అనేది, ఒక ముసుగును చించుకోవడంతో సమానంగా చూశాడు. ఫ్రెంచ్‌లో (పరాయి భాష) మాత్రమే ఒక శైలి లేకుండా రాయడం సాధ్యమవుతుందన్నాడు. అలాగైతేనే తనకు తగిన వనరులు లేకుండా పోతాయన్నాడు. అందువల్లేనేమో, ఆయన ప్రసిద్ధ ‘మినిమలిస్ట్’ రచయిత కాగలిగాడు. వేర్వేరు కారణాల వల్ల తమ మాతృభాషలకు దూరమైన రచయితలు ఎందరో ఉన్నారు. పరిస్థితులు వారికి అలాంటి పరీక్ష పెట్టాయి. ఆ వేదన ఇక్కడ అప్రస్తుతం. కానీ భాష అనేదాన్ని ఒక అవరోధంగా పెట్టుకుని రాయాలనుకోవడం దానికదే ఒక సవాలు. ప్రాణవాయువును మరీ ఎక్కువగా పీల్చకుండా పొదుపుగా వాడుకుంటూ బతికే యోగసాధన లాంటిది అది.

# రైలు ప్రయాణం మెరుగుపడేదెప్పుడు?




**సామాన్య ప్రజలు ప్రయాణించే ప్యాసింజర్ రైళ్లను రద్దుచేయడం, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అన్ రిజర్వ్‌డ్ బోగీల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల స్లీపర్ క్లోచ్‌లలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. బోగీలలో కెపాసిటీకి మించిన ప్రయాణికులు ఉండటం వలన టాయిలెట్ ఉపయోగం ఎక్కువ.**

**భారతీయ ఆర్థికవ్యవస్థకు రైల్వే విభాగం జీవనాడి వంటిది. ఏటా రైలు ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ దానికి తగ్గట్టుగా మౌలిక సదుపాయాల కల్పన పెరగటం లేదు. ప్రతి రోజూ లక్షలాది మంది ప్రయాణికులు తమ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. మెట్రో నగరాల్లో రైల్వే బ్రిడ్జిలు రద్దీగా ఉండి ప్లాట్‌ఫాం మొదలు నుంచి చివరి వరకు చేరుకునేందుకు కనీసం 15 నిమిషాలు పడుతున్నది. రద్దీ సమయాల్లో లిఫ్టులు, ఎస్కలేటర్లు పనిచేయక పోవడం నిత్యకృత్యం.**

సామాన్య ప్రజలు ప్రయాణించే ప్యాసింజర్ రైళ్లను రద్దుచేయడం, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అన్ రిజర్వ్‌డ్ బోగీల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల స్లీపర్ క్లోచ్‌లలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. బోగీలలో కెపాసిటీకి మించిన ప్రయాణికులు ఉండటం వలన టాయిలెట్ ఉపయోగం ఎక్కువ. మూత్రశాలల్లో నీరు లేకపోవడం, భరించలేని దుర్వాసన వెదజల్లుతున్నదని ప్రయాణికులు వాపోతుండటం గమనార్హం. బోగీల్లో అపరిశుభ్రత ప్రయాణికుల ఆరోగ్య సమస్యలకు కారణమవుతున్నది. ఒకే రైలును పేరు మార్చి వివిధ రూట్లలో తిప్పడం వల్ల బోగీలను, టాయ్ లెట్లను శుభ్రపరచడం, బెర్తులు, సీట్లు, చెడపోయిన నల్లాలు, పైపుల మరమ్మతు చేసే సమయం కూడా ఉండటం లేదని అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారు. ఒక్కోసారి ఎటువంటి ముందస్తు సూచనలు తెలపకుండా ప్యాసింజర్ రైళ్లు రద్దుచేయడం లేదా ఎక్స్‌ప్రెస్ రైళ్ల గమ్యం తగ్గించడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ వారంలో మిగ్‌జాం తుఫాన్ వల్ల రైళ్లు రద్దుచేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రద్దుచేయడం మంచిదే, కానీ, తుపాన్ ప్రభావం లేని ఖాజీపేట, విజయవాడ జంక్షన్ల మధ్య ప్రతిరోజు నడిచే ప్యాసింజర్ రైళ్లను రద్దు చేయడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అయినా కేంద్రంలోని పాలకులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. వారు కేవలం హామీలు, గ్యారంటీలకు పరిమితమయ్యారు. రైల్వేలు ప్రజల సొమ్ముతో నిర్మించినవి. అందుబాటు ధరల్లో సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ప్రజల వద్ద వసూలు చేసిన పన్నులు ద్వారా వచ్చిన సొమ్ముతో ప్రయాణికుల సౌకర్యాలు మెరుగుపరచాలి. వయో వృద్ధులకు గతంలో ఇచ్చిన రాయితీలు పునరుద్ధరించాలి. కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో చంద్రయాన్‌కు రాకెట్ పంపినప్పుడు అంతకన్నా తక్కువ ఖర్చుతో రైళ్ల సంఖ్య పెంచి స్టేషన్లలో మౌలిక సదుపాయాలు, నూతన ప్యాసింజర్ రైళ్లు, బోగీల సంఖ్య పెంచవచ్చు. సుఖవంతమైన, ఎటువంటి అసౌకర్యం లేకుండా పరిశుభ్రమైన రైలు ప్రయాణం చేసినప్పుడే ‘స్వచ్ఛ రైల్- స్వచ్ఛ్ భారత్’ నినాదానికి సార్థకత ఏర్పడుతుంది. ఈ దిశగా రైల్వే అధికారులు దృష్టి సారించాలి.



# రవిక అందంలో రుహానీ



టాలీవుడ్ లో రుహానీ శర్మ జర్నీ సక్సెస్ ఫుల్ గా సాగిపోతుంది. తొలి సినిమా %-%చిలసౌ%-%తోనే ట్యాలెంటెడ్ బ్యూటీ అనిపించింది. త్రివిక్రమ్ లాంటి దిగ్గజంతో సైతం రిలీజ్ కి ముందే ప్రోమోలతోనే ప్రశంసలందుకుంది. అటుపై పాత్రల ఎంపికలోనూ ఎంతో సెలక్టివ్ గా కనిపించింది. రొటీన్ కి భిన్నమైన పాత్రలు రావడం...నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు కావడంతో మరింత రీచ్ అయింది. %-%సైంధవ్%-...-%ఆపరేషన్ వాలెంటైన్%-% లాంటి సినిమాలు ఫ్లాప్ అయినా! రుహానీ వరకూ పాస్ అయిపోయింది.

ఇటీవలే %-%శ్రీరంగ నీతులు%-% అంటూ ప్రేక్షకులముందుకొచ్చింది. అందులో నటనకు ఆస్కారం ఉన్న రోల్ కావడంతో సినిమా ఫలితం ఎలా ఉన్నప్పటికీ నెగిటివ్ ఇంప్రెషన్ అయితే పడలేదు. కెరీర్ పరంగా రుహానీకి ఇంకా మంచి భవిష్యత్ కనిపిస్తుంది. మరి అమ్మడి బ్యూటీ సంగతేంటి? అంటే అందులోనూ రుహానీ తక్కువేం కాదు. ఎప్పటి కప్పుడు వేడెక్కించే ఫోటోలతో కుర్రకారుని అలరిస్తూనే ఉంటుంది. హాట్ భంగిమలతో యువత అటెన్షన్ డ్రా చేస్తుంది. ఇవన్నీ ఒక ఎత్తైతే చీరందంలో సంథింగ్ స్పెషల్ గా హైలైట్ అవ్వడం రుహానీ ప్రత్యేకత అని చెప్పాలి. అమ్మడి ఇన్ స్టా చెక్ చేస్తే సారీ భంగిమలు కుప్పలుగా దర్శనమిస్తాయి. రంగు రంగుల చీరలో..లంగావోణీలో హొయలు పోయిన తీరు చూస్తే మతి పోవాల్సిందే. తాజాగా మరోసారి చీరందంలో వ్హాటే బ్యూటీ అనిపించింది. నలుపు వర్ణం చీర.. రవికలో అమ్మడు తనలో బ్యూటీని మరోసారి హైలైట్ చేసింది. క్లోజప్ షాట్ లో రుహానీ హాట్ ట్రీట్ కి పడిపోవాల్సిందే. మత్తెక్కించే చూపులతో హృదయాల్ని కొసేస్తుంది. అమ్మడి ముస్తాబైన విధానం..నెక్ పై అందమైన నెక్లెస్ తో మరింత అందంగా కనిపిస్తుంది. క్లీవేజ్ బ్యూటీతో కాకలే రేపుతుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. అభిమానులు అంతే ధీటుగా హాట్ కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు.



# యానిమల్ బ్యూటీ నేచురల్ హొయలు

'యానిమల్' రిలీజ్ తర్వాత జోయా గురించే ఎక్కువగా చర్చ సాగింది. ఈ పాత్రలో తనదైన అందం అద్భుత నట ప్రదర్శనతో ఆకట్టుకుంది త్రిప్తి దిమ్రి. యానిమల్ చిత్రంలో జోయా పాత్రలో జీవించింది. రణబీర్ తో రొమాన్స్ ని తెరపై అద్భుతంగా పండించింది. ఓవైపు నేషనల్ క్రష్ రష్మిక రణబీర్ భార్య పాత్రలో మైండ్ బ్లోయింగ్ పెర్ఫామెన్స్ తో కట్టి పడేస్తున్నా.. సినిమా మధ్యలో ఎంటరైన జోయా పాత్ర కుర్రకారు గుండెల్ని మరిగించింది అంటే అతిశయోక్తి కాదు. కారణం ఏదైనా కానీ ఇప్పుడు త్రిప్తి దిమ్రి మోస్ట్ ప్రామిస్సింగ్ పెర్ఫామర్ గా వెలిగిపోతోంది. వరుసగా పాన్ ఇండియా సినిమాల్లో అవకాశాలకు ఇది దారి తీసింది. త్రిప్తి అనూహ్యంగా నేషనల్ క్రష్ గా అవతరించింది. ఇప్పుడు ఆ ఫేమ్ ని నిలబెట్టుకునేందుకు తనవంతు ప్రయత్నాల్లో ఉంది. సోషల్ మీడియాల్లో ఈ బ్యూటీ నిరంతరం అభిమానులకు టచ్ లో ఉంటోంది. త్రిప్తి తాజాగా షేర్ చేసిన హాట్ ఫోటోషూట్ అంతర్జాలాన్ని షేక్ చేస్తోంది. నేచురల్ బ్యూటీ ఎంతో వేడిగా ఉందంటూ ఈ ఫోటోలకు ప్రశంసలు కురు-స్తున్నాయి. ఎండలో తడిసిముద్దయ్యాను..! అంటూ దీనికి త్రిప్తి అద్భుతమైన క్యాప్షన్ ఇచ్చింది. నిజానికి త్రిప్తి ఎంతో నేచురల్ గా కనిపిస్తున్న ఈ ఫోటోగ్రాఫ్స్ ని పరిశీలిస్తే.. తనపై సన్నని సూర్య కాంతి పడుతుంటే చెమటలతో తడిసిపోయి కనిపిస్తోంది. అందుకే ఈ లుక్ సంథింగ్ స్పెషల్ గా ఎలివేట్ అవుతోంది.

కెరీర్ మ్యాటర్ కి వస్తే.. విక్కీ కౌశల్, అమ్మీ విర్క్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'బాడ్ న్యూజ్' చిత్రంలో త్రిప్తి దిమ్రి వేడెక్కించే పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్లు ఇప్పటికే విడుదలై ఆకట్టుకున్నాయి. విడుదల తేదీని ఇంతకుముందే ప్రకటించారు. త్రిప్తి క్రేజ్ విక్కీ సినిమాకి ప్రధాన ఆయుధంగా మారనుంది. ఆనంద్ తివారీ దర్శకత్వం వహించిన ఈ చిత్రం నిజఘటనల ఆధారంగా రూపొందుతోంది. అరుదైన వైద్య పరిస్థితి ఆధారంగా ఈ సినిమా కథాంశాన్ని రూపొందించారని తెలుస్తోంది.

# అలాంటి సీన్లకు నో చెబితే ఇంట్లో కూచోవాలి: మృణాల్

సీతారామం- హాయ్ నాన్న - ది ఫ్యామిలీ స్టార్ చిత్రాల్లో నటించింది మృణాల్ ఠాకూర్. వరుస చిత్రాల్లో తనదైన అద్భుత నటనతో మెప్పించింది. ది ఫ్యామిలీ స్టార్ చిత్రం బాక్సాఫీస్ వద్ద అంతగా ఆడకపోయినా నటిగా తనకు పేరొచ్చింది. ఈ వారం అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం స్ట్రీమింగ్ మొదలైంది. తాజా ఇంటర్వ్యూలో ఈ ప్రతిభావంతురాలైన బ్యూటీ తన సినిమాలు, జీవితం, కెరీర్ గురించి చాలా నిక్కచ్చిగా మాట్లాడింది. తాజా ఇంటర్వ్యూలో మృణాల్ ఠాకూర్ సినిమాల్లో ఇంటిమేట్ సీన్స్ చేయడం వల్ల తనకు ఎదురైన అసౌకర్యం గురించి మాట్లాడింది. అయితే ఆ కారణంగానే తాను సినిమాకు నో చెప్పలేనని గ్రహించానని కూడా తెలిపింది. ముద్దు సన్నివేశాలు, బెడ్ రూమ్ సన్నివేశాలు ఉన్నాయని సినిమాలకు నో చెబితే ఎప్పటికీ అవకాశాలు రావని అంది. సహనటుడితో రొమాంటిక్‌గా సన్నిహితంగా ఉండే సన్నివేశాలు చేయడం నాకు అంత సౌకర్యంగా అనిపించదు. నేను భయపడతాను.. సినిమాకి నో చెబుతాను.. కానీ ఎంతకాలం నో చెప్పగలను? నేను నా తల్లిదండ్రులతో కూర్చుని,.. పాపా నేను ఒక భాగాన్ని కోల్పోలేను.. ఎందుకంటే కొన్నిసార్లు ఆ సీన్స్ చేయాల్సి ఉంటుంది. అది నా ఎంపిక కాదు. నేను సినిమా చేయాలనుకున్నంత మాత్రాన ముద్దు సన్నివేశం ఉండడంతో డ్రాప్ అవ్వాల్సి వచ్చేది. కానీ ఒక నటిగా అన్నిటికీ సిద్ధంగా ఉండాలి. ఎందుకంటే కొన్నిసార్లు అది డిమాండ్ (దృశ్యం). సౌకర్యంగా లేకపోతే దాని గురించి మాట్లాడుతాం.. కానీ నేను దాని కారణంగా సినిమాలను కోల్పోయాను%--% అని మృణాల్ అన్నారు. తాజా ఇంటర్వ్యూలో .. కెరీర్ ప్రారంభంలో ఘాడమైన సన్నిహిత సన్నివేశాలకు తన తల్లిదండ్రులు ఓకే చెప్పేవారు కాదని మృణాల్ వెల్లడించారు. తనకు అలాంటి అవకాశాలు వచ్చినప్పుడు.. తన నిర్ణయానికి తండ్రి మద్దతు ఇవ్వలేదు. అప్పట్లో మృణాల్ తన వృత్తిని, కాలేజీని రెండిటినీ బ్యాలెన్స్ చేసుకోవాల్సి ఉంది. అయితే నటనలో కొనసాగడం వల్ల కళాశాల హాజరుపై ప్రభావం పడింది. కానీ తన తండ్రి %-%సూపర్ 30%-% లాంటి సినిమాలపైనా, నట ప్రదర్శనపై ఎక్కువ దృష్టి పెట్టమని చెప్పారని తెలిపింది. %-%కుంకుమ్ భాగ్య%-% అనే టీవీ షోతో మృణాల్ పాపులారిటీ సంపాదించుకుంది. లవ్ సోనియా, సూపర్ 30, ధమాకా, జెర్సీ, సీతా రామం సహా వరుస చిత్రాలతో మరింత పాపులర్ అయ్యింది. విజయ్ దేవరకొండతో కలిసి ది ఫ్యామిలీ స్టార్‌లో కనిపించిన మృణాల్ ఠాకూర్ 2024లో మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. %-%పూజా మేరీ జాన్%-% అనే హిందీ చిత్రంలో మృణాల్ నటించింది. నవజ్యోత్ గులాటి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో హుమా ఖురేషి, విక్రమ్ సింగ్ చౌహాన్, విజయ్ రాజ్ తదితరులు నటించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038